5765

ప్రబుద్ధాంధ్ర

సచిత్ర మాసపత్రిక



కీర్తిశేషులైన రావుబహద్దర్ కందుకూరి వీరేశలింగము పంతులుగారు

సంవత్సర చందా ౧-౦-౦ ౬ ౧౨ సంపాదకుడు

వార్షిక సంచిక ౦-౮-౦ డిశంబరు ౧౯౩౫ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

బెజవాడ సరస్వతీ బుక్ డిపో వారి, స్వంత ప్రచురణములు.

ఆంధ్రదేశమందు ప్రదర్శింపబడు నాటకరత్నములు	రు.	అ.
సతీ సక్కుబాయి సో॥ నా॥	0	12
శ్రీ కృష్ణతులాభారము ము॥ సు	1	0
సత్యహరిశ్చంద్రీయము బ॥ ల॥	1	0
బుద్ధిమతీ విలాసము డిటో	1	0
రంగూన్ రౌడీ సో॥ నా॥	1	0
ధరణికోట డిటో	1	4
సతీ అనసూయ డిటో	1	0
గంగావతరణము డిటో	1	0
మహాభక్తవిజయము డిటో	1	0
ద్రౌపదీ వస్త్రాపహరణం ము॥ అ॥	1	0
సావిత్రి శ్రీ॥ స॥	1	0
చింతామణి కా॥ నా॥	1	0
మధుసేవ డిటో	1	0
సతీప్రతాప్ అనసూయ సో॥ అ॥	1	0
రాధాకృష్ణ పా॥ ల॥	0	12
పాదుకాపట్టాభిషేకము పా॥ ల॥	1	4
జయంతిజయపాలము ఆ॥ స॥	0	12
కృష్ణలీల బళ్లారి కె॥ సు॥	1	4
రామదాసు డి॥ గో॥	1	0
రసపుత్రవిజయం ఇ॥ య॥	1	0
రాణాప్రతాప్‌సింగు డిటో	1	0
చంద్రగుప్త స॥ శి॥	1	0
దుర్గాదాసు జం॥ శి॥	1	4
రాణాప్రతాప్‌సింహ డిటో	1	0
రాధాకృష్ణ సాంగ్సు చం॥ కే॥	0	12
తులాభారం సాంగ్సు డిటో	0	12
చండీనాటకం ము॥ వే॥	1	0

ఆదిభట్ల నారాయణదాసుగారి హరికథలు.	రు.	అ.
జానకీ శపథము	1	0
రుక్మిణీకల్యాణము	0	12
మార్కండేయ చరిత్రము	0	12
హరిశ్చంద్రోపాఖ్యానము	0	12
అంబరీష చరిత్రము	0	8
ప్రహ్లాద చరిత్రము	0	8
గజేంద్ర మోక్షము	0	8
భీష్మచరిత్రము	0	8
పైన వుదహరించిన 8 పుస్తకములు కలసిన క్యాలికో బయిండు.	5	8
బి. బాలాజీదాసుగారిచే రచియింపబడిన హరికథలు		
గయోపాఖ్యానం	0	8
జయప్రదాదేవి చరిత్ర	0	8
నలచరిత్రము	0	8
రుక్మాంగదచరిత్రము	0	8
కుశలవ విజయము	0	8
శశిరేఖాపరిణయము	0	8
సంగ్రహరామాయణము	1	0
దయాకర విజయము	0	8
త్రిశంకు విజయము	0	8
సీతాకల్యాణము	0	8
ద్రౌపదీ మానసంరక్షణం	0	6
కుచేలోపాఖ్యానం	0	6
పురందరదాసు చరిత్ర	0	6
హరికథాసమంజరి పా 1	0	6
డిటో రెండవభాగము	0	6

మా వద్ద అనేకరకములు గలవు. కోరినవారికి నూరుపేజీల కేట్లాగు ఉచితముగా పంపబడును.

వలయువారు : కురికూరి సుబ్బారావు,

ప్రొప్రయిటరు, సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి రూ. అ.

- తెనుగుచినుకులు ౦ ౮
- పాలతరగలు ౦ ౮
- గోగీతము ౦ ౨
- పైడితల్లి ౦ ౨
- ముద్దు ౦ ౪

పూజాపుష్పమాలవారివి

- చాకిరేవు ౦ ౮
- బాష్పబిందువు ౦ ౮

రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారివి

- వ్యాససంగ్రహం ౩ ౮
- గద్యచింతామణి ౧ ౮
- బాలకవిశరణ్యము ౧ ౮
- వ్యాసావళి ౧ ౦
- ఆంధ్రకవిభిషక్కుల భాషాభేషజము ౧ ౦

వ్యాసకుటీరంవారివి

- జన్మభూమి నాటిక ౦ ౪
- ప్రేమాంజలి—పంచమదంపతుల చరిత్రం ౦ ౫
- శుభోదయము ౦ ౩
- శ్రీ వివేకానంద సందేశము ౦ ౨
- కుసుమాకరము ౦ ౧౪
- తూలిక ౦ ౧౦
- ఆత్మజ్యోతి ౦ ౮
- సంధ్య ౦ ౬

ఉన్నవ లక్ష్మీనారాయణగారివి

- మాలపల్లి ౩ ౦
- నాయకురాలు ౧ ౦
- సంగీతనాపసాని ౦ ౧
- పోది ౦ ౧
- భావతరంగాలు ౦ ౧
- హరిజన నాటకము ౦ ౧

వజ్ఝల వేంకటేశ్వరకవిగారివి

- నాకాభంగము ౦ ౧౨

గోల్కొండ పత్రిక వారివి

- గోల్కొండకవుల సంచిక ౨ ౦
- ఉచ్ఛల విషాదము ౦ ౧౨
- రెడ్డికులనిర్ణయచంద్రిక ౧ ౪
- సంఘోద్ధరణము ౦ ౬
- కర్నూలు రాజవంశావళి ౦ ౨
- రఘునాథ్. ౦ ౧ ౬

మారేమండ రామారావుగారివి

- భారతీయ విద్యాచరిత్రము ౦ ౧౨
- శ్రీమధ్వాచార్యులవారి చరిత్ర ౧ ౦

భావరాజు వేంకటకృష్ణారావుగారివి

- విదేశయాత్రికులు_ప్రాచీనాంధ్ర దేశము ౧ ౪
- ప్రాచీనాంధ్రనౌకాజీవనచారిత్రం ౧ ౦

కవితాసమితివారివి

- వైశాఖ—వార్షికసంచిక ౧ ౦
- ఉత్కలపతనము నాటకం ౦ ౧౨
- ప్రభవ—ఖండకావ్యాలు ౦ ౮
- మాతృపూజ పద్యఖండాలు ౦ ౪

స్థానాపతి రుక్మిణమ్మగారివి

- పూలమాల—ఖండకావ్యాలు ౦ ౪

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి

- వ్యాసావళి ౦ ౪
- తెనుగు వీణ, పాటలు_పద్యాలు ౦ ౨

కూచి నరసింహంగారివి

- ఆత్మసంయమము_అమితవిషయాసక్తి ౦ ౬
- అనుబంధము ౦ ౩

నడింపల్లి వేంకటహనుమంత రావుగారివి

- సాహసిక—నవల ౧ ౦

సహదేవ సూర్యప్రకాశరావుగారివి

- మునిమాపు ౦ ౧౨
- వకుళమాళ ౦ ౧౨

కో. స్వర్ణవల్లిగారివి

- వినోదశిల్పము ౧ ౪

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

- సుందరి ౧ ౦

మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

- చతుర్దశమనుచరిత్ర ౦ ౮
- సుభాషితములు ౦ ౧

పార్నంది రామశాస్త్రిగారివి

- శ్రీమహాభారత విమర్శ ౦ ౮

రాయసం శేషగిరిరావుగారివి

- కోతిమూకా (నాటకం) ౦ ౧౨

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి

- నాటకోపన్యాసములు ౦ ౧౨

సాహితీ సమితివారివి

- సఖ. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు. ౩ ౧౨

కో. శతకోపాచార్యులుగారివి

- జగత్కథ (వెల్సు వరల్డు హిస్టరీ) ౩ ౦
- తాతాజీవితము ౦ ౧౦

మొసలికంటి సంజీవరావుగారివి

- బక్సారుయుద్ధము చరిత్ర ౦ ౧౨
- ఔరంగజేబు పాదుషా ౦ ౧౨
- సిందుబాదుకథలు ౦ ౫

మునిమాణిక్యం నరసింహారావుగారివి

- కాంతం కథలు ౧ ౦
- నేనూ మాకాంతం ౦ ౪
- వక్రరేఖ ౧ ౦
- ఉపాధ్యాయుడు ౦ ౮

రెం. లక్ష్మీనరసింహంగారివి

- హృదయవిహంగము ౦ ౪

నడింపల్లి జగన్నాథరావుగారివి

- ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా) ౧ ౪
- క్యాలికో ఉత్తమప్రతి ౨ ౮
- Age of Mahabharata 1 0

చెలికాని సత్యనారాయణగారివి

- జడగంటలు ౦ ౮
- రహస్యలేఖ ౦ ౮
- చక్రపాణి ౦ ౮

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి

- నోటు ౦ ౧౦
- మూర్ఖరాజు ౦ ౪
- నీతిధర్మము ౦ ౪
- సంపూర్ణస్వరాజ్యము ౦ ౪
- శ్రీరామచరిత్ర ౮
- ప్రపంచచరిత్ర (గ్రీసు)
  - ౧ మొదలు ౩ భాగాలు
  - భాగం ౧కి ౦ ౮
  - నాలుగవ భాగము హాజరులేదు
- Neglected Emperorpoet 0 8
- Spiritual Swadesi 1 0
- Age of Vemana 0 6

మార్కండేయభవనం వారివి

- సచ్చిదానందం (యూనివర్సిటీ పోటీకి వెళ్లిన నవల) ౧ ౦
- కథాకావ్యము (పద్యాలు) ౦ ౧౨
- కథాకావ్యము (వచనం) ౦ ౧౨

వెంపటి సత్యనారాయణగారివి

- అశ్వత్థ పార్వతీశముడు ౦ ౮

వలయువారు. కళాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.

వేలు పిక్చర్సు వారి

శ్రీకృష్ణలీలలు

(తెలుగు టాకీ)

ఈ ఫిలిము మదరాసు, బెజవాడ, ఏలూరు నగరములందు ప్రదర్శింపబడి అనేక వేలమందిని ఆకర్షించుచున్నది.

ఈ నెల 7 వ తేదీనుండి విజయనగరం, విశాఖపట్టణములలో ప్రదర్శింపబడనున్నది.

తెలుగులో ఇట్టి సర్వాంగసుందరముగ తయారు గాబడిన ఫిలిము యింతవరకు వచ్చి యుండలేదు.

మదరాసు బ్రాడ్వే టాకీసులో జరుగు ప్రదర్శనములకు అనేక వేలమందికి టిక్కెట్లు దొరుకుట దుర్లభముగా నున్నది.


ముఖ్య పాత్రధారులు

వేమూరి గగ్గయ్య	...	కంసుడు
సారుపల్లి సుబ్బారావు	...	వసుదేవుడు
సారుపల్లి సత్యనారాయణ	...	అక్రూరుడు
గోవిందరాజుల వెంకట్రామయ్య	...	ఉగ్రసేనుడు
మాష్టర్ రాజేశ్వరరావు	...	శ్రీకృష్ణుడు
శ్రీరంజని	...	దేవకి
రామతిలకం	...	యశోద

మదరాసులో ఇంతవరకు యేఫిలిమునకు గూడ యింత జనసముదాయము వచ్చియుండలేదు.


ఒక్కపరి వీక్షింపుడు!

వీక్షించి సంతోషస్వాంతులు గండు!!



సంపుటము ౬. రాజమహేంద్రవరము ౧౦ డిశంబరు ౧౯౩౫ ౧౨ వ సంచిక

రామమూర్తిపంతులుగారితో ౩౬ గంటలు



నవంబరు యిరవైమూడో తేదీ, శనివారం, సాయంత్రం, రమారమీ యెనిమిది గంటలవేళ, పర్లాకిమిడిలో, నేను, రావుసాహేబు శ్రీగిడుగు వేంకటరామమూర్తిపంతులు గారి యింటికి వెళ్లాను. ఇరవైయైదో తేదీ, సోమవారం, ఉదయం, అలాగే యెనిమిది గంటలవేళ, మళ్లీ, అక్కణ్ణుంచి బయలుదేరాను.

ఈ ౩౬ గంటలకూ నేను వెలకట్టలేను. నా జీవితంలో, యింతవరకూ, యిలాంటి సమయం గడిపి యెరగను. ఇక ముందుకూడా గడపబోను.

పంతులుగారి కటాక్షవీక్షణం నామీద ప్రసరించినంత సేపూ యేదో అపూర్వశక్తి వొకటి నాలో జాగృతం అవుతూ వున్నట్టు తోచింది. తెనుగుభాషను గురించిన సమ్యగ్జ్ఞానం నా మెదడులో సంచితం అవుతూ వున్నట్టు కూడా అనిపించింది.

ఆంధ్రదేశానికి నూత్నసందేశం వెలువడ్డ ఆసనంలో కూచుని వుపదేశం చేస్తూ వుండగా పంతులుగారి దివ్య దర్శనం చేసుకున్నాను. నా జన్మ సఫలం అయింది.

నేను వెళ్లేటప్పటికి, పంతులుగారు, టేబిలుముందు కూచుని ఫలాహారం చేస్తున్నారు. "రాజమండ్రీనుంచి యెవరో వచ్చా" రని ... శ్రీ, అన్నపూర్ణమ్మగారు మనవి చెయ్యగా వారు, వెనక్కి తిరిగిచూశారు. వెంటనే నేను నమస్కారం చెయ్యగా అందుకున్నారు; గాని నన్ను సవాలుకట్టలేకపోయారు.

రాజమహేంద్రవరంలో వారికి సన్మానం జరిగాక, మళ్లీ నేనే వారి దర్శనం చెయ్యడం.

ఇది యిలాగే జరుగుతుండగా నేను చేతిలోనే వుంచుకుని వున్న కార్డు అందించాను. చదివి వారు, గభీమని లేచి "అలాగా? చాలా సంతోషం" అంటూ నాభుజం మీద తట్టి, కొంచెం దూరంలోవున్న కుర్చీ తెచ్చివేసి కూచోమన్నారు. నేను అది తెచ్చుకోవాలని ప్రయత్నించాను; గాని అప్పటికే వారి చేతులలో వున్న కుర్చీని నేను స్వాధీనపరుచుకోలేకపోయాను.

నన్ను చూశారు. అప్పటిదాకా ఫలాహారం చేస్తూ, వ్రాసినదానికి మూలుగుతూ వున్న పంతులుగారు, గ్రాంథికవాదులలో కొమ్ములు తిరిగినవారి తప్పుడు రచనల ప్రస్తావన ప్రారంభించారు.

అవి గ్రాంథికవాదుల అపప్రయోగాలే కాదు, అర్థం లేని ఆక్షేపణలే కాదు, కుట్రలే కాదు, కుత్సితాలే

...దక్కడ [illegible] కాదు— [illegible] గోడాం [illegible]

[illegible], తరవాత, [illegible] కాలసిన [illegible]

తరవాత [illegible]

[illegible]

[illegible] యుద్ధ [illegible]

[illegible]

బ్రహ్మశ్రీ ([illegible] రామచంద్ర) కవిగారి ప్రస్తావన వచ్చింది.

వెంటనే [illegible], పంతులుగారు, [illegible] చెయ్యి పట్టుకుని వసారాలోనికి తీసుకువెళ్ళి, [illegible] తాటాకు పుస్తకాలూ చూపిస్తూ "కవిగారికి విశాఖపట్నం జిల్లావారు షష్టిపూర్తి మహోత్సవం చెయ్య...

...ం బాగానే వుంది; కాని వారి ఘనత గౌరవం చాలదు. వారి పేర, ఎలమంచిలిలో, భోగ్గు యాజమాన్యం కింద [illegible], విశాఖపట్నంలో మునిసిపాలిటీ పెత్తనంలో [illegible] వారి పుస్తకభాండాగారం స్థాపించి, రిజస్టరీ చేయించేటట్టయితే నేనీ తాలూకు పుస్తకాలన్నీ ఆ [illegible] భాండాగారానికిస్తాను. [illegible] మీరు చూస్తూ వున్నారు. విశాఖ [illegible] నేనా [illegible] స్థితిలో వున్నాను. మీరు [illegible] మీవాట [illegible] మహాసభలో చె[illegible] సెలవివ్వాలి.

[illegible] వారి, యీ [illegible] చేశాం, నేను విశాఖపట్నంలో మహాసభలో ప్రకటించాను.

[illegible]కే నేను, కవిగారు గొప్ప పండితులని [illegible]ను; కాని పంతులుగారి యీ సందేశంవల్ల [illegible] కవిగారి పదవి మరింత మహోన్నతంగా కనబడింది.

ఇవాళ, తెలుగు దేశంలో, ఆంధ్రపండితుల తారతమ్యం తెలుసుకోవాలంటే, అందుకు రామమూర్తిపంతులుగారి నిర్ణయం వొక్కటే ఆధారం.

తరవాత వీరేశలింగంపంతులుగారి శిలావిగ్రహం సంగతి వచ్చింది. "రేపది రాజమహేంద్రవరంలో మహా...

త్సవంతో ప్రతిష్ఠించబడుతోంది కదా మీరిలా వచ్చే శా" రేమని పంతులుగా రడిగారు. "ప్రబుద్ధాంధ్ర నన్నింటో వుండనివ్వడం లే"దని రాసి చూపించాను. "విన్నాను. మీ ప్రచారం సంగతి విన్నాను. ప్రబుద్ధాంధ్రకు, సంపాదకుడు నెలకు యిరవై రోజులచొప్పున ప్రెస్సుబిల్లూ పేపరుబిల్లూ పూర్తిగా చెల్లించక పోతూవుండడం దేశీయుల నాగరిక శ్రద్ధకు నిదర్శనం. అయితే: ఈ వ్యాప్తిలో మీరు మీ యింటో [illegible] చెయ్యడం బాగా లేదు. ఏమంటారు? అన్నివిధాలా [illegible] వెలి. ఈ [illegible] చెయ్యడానికి రారు. [illegible], [illegible] రాజాగారి [illegible] పెంకు లున్నా నేను [illegible]. ఇస్తే వారికి నర్తకం [illegible]. రాజాగారి [illegible] ధం వున్న పెద్దమనుష్యు లెవరూ [illegible] కూడా చూడరు. ఎక్కడైనా కనపడితే గౌరవంగా [illegible] తారు. మాకే గాక మరికొందరికి కూడా యిలాంటి చిక్కు లున్నాయి. మీరు మరోచోట [illegible] కొంత పని జరిగివుండు" నని పంతులుగా రన్నారు. దానికి నేను "తమ దర్శనం కోసం వచ్చాను. మరేమీ పని లేదు. వచ్చాను కనక యిక్కడికే తమ ద్వారా చందాదారులై వున్నవారిని చూస్తాను." అని రాసి చూపించాను. పంతులుగారు సంతోషించారు; కాని "మాటలవల్ల పనులు జరుగుతాయా? సరే మరి. కష్టపడండి. దేశీయులు మీ సేవను గుర్తిస్తారు. కొంతవరకూ గుర్తించి కూడా వున్నారు" అని చెబుతూ మళ్ళీ వీరేశలింగం పంతులుగారి ప్రస్తావన అందుకున్నారు.

"వీరేశలింగం పంతులుగారు పండితు లనడానికి వీలు లేదు; కాని పండితులే చెయ్యవలసిన పను లెన్నో చేశారు. వారు చేసిన పనులు మరెవ్వరూ చెయ్యలేకపోయారు కూడాను. వారు, చివరికి, నావాదం అంగీకరించారు. వెంటనే వారి అనంద్యాశ్రమంలో వర్తమానాంధ్ర భాషాప్రవర్తకసమాజం యేర్పరచబడ్డది. దానికి పంతులుగారే అధ్యక్షులు. అప్పటికి వారు ఆంధ్రకవుల చరిత్ర సంస్కరిస్తున్నారు. మద్రాసు ప్రయాణం తొందరలో కూడా వున్నారు. "ఈ పని పూర్తికాగానే నేనీ సమాజం పని శ్రద్ధగా చేస్తా"నని చెబుతూ వారు మద్రాసు వెళ్ళారు; కాని కొద్దిరోజుల్లోనే వారు కాలం చేశారు. ఈ సంగతు లన్నీ తెలుపుతూ నేను ఆ గ్రంథప్రతిష్ఠకు ప్రధాన కారకులైన పెద్దాడ సుందరరావుగారికి నేను జాబు రాశాను. వారు దాన్ని ఆ సభలో చదువుతారని అనుకుంటున్నా" నన్నారు పంతులుగారు.

అప్పటికి రాత్రి పదిగంటలు దాటింది. పంతులుగారు [illegible] పడుకున్నారు; కాని ప్రయాణ [illegible] వల్ల నాకు [illegible] ప్రారంభమయింది. అది చూసి, నాకు [illegible] "పడుకో"మని సెల విచ్చారు.

సెప్టెంబరు ౧౮ :—

సూర్యోదయం అయినాటప్పటికే పంతులుగారు కాలకృత్యాలు తీర్చుకుని సిద్ధంగా వున్నారు. మరో అర గంటకి నేను తెములాను. శాస్త్రిగా రిచ్చిన కాఫీ పుచ్చుకుని యిద్దరమూ మేడమీదికి వెళ్ళిపోయాము.

పంతులుగారు, నన్ను, గ్రంథాలయానికి తీసుకువెళ్ళి ఉత్తమప్రబంధా లున్న బీరువా తెరిచారు. భారతం, భాగవతం, రామాయణం, వసుచరిత్రాదులు— ఏవి తీసినా పరిష్కర్తల [illegible] సవరణలు ప్రతీ పేజిలోనూ గుర్తుపెట్టబడివున్నాయి. [illegible] సార్వభౌముని శ్రీకృష్ణభారతం కనపడింది. ఎర్ర పెన్సిలుతో గీటుపెట్టని పంక్తి కనపడలేదు. [illegible] వాసుదేవశాస్త్రిగారి ఉత్తరరామచరిత్ర కొత్తకూర్పు కనపడింది. అక్షరం అక్షరానికీ గీట్లున్నాయి. ఒకచోట శాస్త్రిగారు "హాని పొనగదు" అని వాడారు. అది చూపిస్తూ, నవ్వుతూ "శాస్త్రిగారికి పొనగుధాతువు అర్థం తెలపదు. దానిప్రయోగం అసలే తెలపదు. అయినా వుత్తరరామచరిత్ర తెనిగించారు. అయితే: వారి రచనలో వ్యావహారికశబ్దాలు కుప్పలుగా వున్నాయి. తెలిసివుంటే వారు వాటిని వాడా రని నేను చెప్పగల" నన్నారు పంతులుగారు.

వద్దా[illegible] సుబ్బారాయుడుగారి ప్రస్తావన వచ్చింది. "శబ్దరత్నాకరం లేనిదే వాడు మాట్లాడడు" అని చెబుతూ పంతులుగారు, [illegible] లోపలికి వెళ్ళి శబ్దరత్నాకరం [illegible].

[illegible] కట్టి[illegible]. [illegible] పుస్తకం [illegible] వున్నాయి. [illegible] దులో [illegible] చాలా కష్టమయి[illegible]. ప్రతీ [illegible] లోనూ [illegible] పెన్సిలు [illegible] రాసిన భాగమే ఎక్కువగా వు[illegible].

అది మళ్ళీ [illegible] కట్టేస్తూ పంతులుగారిలా చెప్పారు.

ఇద్దరమూ [illegible] వున్నాం. "తమరు కూచోండి" అని కుర్చీ దగ్గిరికి లాగాను, కాని "నుంచుని మాట్లాడడమే నాకలవాటు" అంటూ [illegible] వారలాగే వుండి మాట్లాడారు.

"ఇటీవలి వేను, శబ్దరత్నాకరం మరో ప్రతి కూడా కొని, తెల్లకాగితాలు వేస్సి [illegible] చేయించివున్నాను; కాని [illegible] నేను [illegible] యెక్కువ భద్రంగా కాపాడుతున్నాను. [illegible] వేశం తట[illegible] సించి[illegible] పుస్తకాలతో పాటు [illegible] కూడా [illegible] మహేంద్రవరం వెళ్లాను. అక్కడ [illegible] నారాయణరావుగారి యింటలో [illegible] పుస్తకాలు [illegible] పెట్టెలో [illegible] రత్నాకరం [illegible]. ప్రయాణం తొందరలో అది అక్కడే [illegible] నా మతిపోయి[illegible] "అది మళ్ళీ నాచేతికి వచ్చేదాకా నేను భోజనం చెయ్యను" [illegible] తెల్పాను. ఈ సంగతి తెలుపుతూ [illegible] నారాయణరావుకి [illegible] గా [illegible]. నారాయణరావు "అవును. అది యిక్కడ [illegible] పార్సెలు చేసి పంపేశాను. ఈపాటికి [illegible] దారిలో వుంటుంది" అని బదులు తంతి కొట్టాడు. అప్పుడు మావాళ్లు, బోధించి, బతిమాలగా నేను భోజనం చేశాను. అయితే: ఈపుస్తకం అంటే నాకింత శ్రద్ధ యెందుకో మీకు తెలుసునా?"

ఇలా అడుగుతూ, పంతులుగారు, మరింత దగ్గిరగా వచ్చి తమ [illegible] చేతులూ నాభుజాలమీద వేసి వూపుతూ—[illegible]—

"[illegible] గట్టిగా నమ్మండి. [illegible] చెయ్యా[illegible] విడిచిపెట్టను. [illegible] నాయిచ్ఛ [illegible] కాదు. . . ఆంధ్ర సాహిత్యపరిషత్తుయొక్క స్థితిగతులు మీకు బాగా తెలుసు. జయంతి రామయ్యగారు [illegible] మేశారు. ఇప్పటికీ [illegible] వున్నారు. అది పూర్తిగా [illegible] పోయింది. దాని కింక యెదుగుబొదుగులు లేవు. అది యిక చిగిర్చదు. పుయ్యదు. కాయదు. ఫలించదు. [illegible] రామయ్యగారు ఆశ పెట్టుకుని వున్నదల్లా సూర్యరాయాంధ్రనిఘంటువు. దేశం కనిపెట్టుకుని వున్నది [illegible] కోసమే. అయితే: అది శబ్దరత్నాకరంమీద యింప్రూవుమెంటు తప్పస్వతంత్రం కాదు. సమగ్రం అంతకంటే కాదు. నిర్దుష్టం కానేకాదు. కావడానికి తగిన [illegible] లక్షణ లేనే లేవు. అది అచ్చులో వుందని తెలుస్తోంది. [illegible] యెప్పటికేనా [illegible] వస్తుంది. నేను దానికోసం యెదురుచూస్తున్నాను. వచ్చీరావడంతోటే దాన్ని [illegible] ముక్కా చెక్కా కింద చితక్కొట్టేస్తాను. అందుకోసమే యీశబ్దరత్నాకరం యింత జాగ్రత్తగా వుంచాను. దీన్ని అనుసరించి వెడుతుంది కనుక అది, దా[illegible] విమర్శించాలంటే దీనిమీద రాసివుంచిన నోట్సు చాలా అవసరం. తరవాత దీనిపని తీరిపోతుంది. ఇంతపని చేస్తేగాని కృతకాంధ్రంయొక్క దౌర్బల్యమూ, దౌర్భాగ్యమూ దేశీయులకు పూర్తిగా బోధపడవు. నిఘంటువు రాయడాని కెలాంటివారు పూనుకోవాలో, వారి హృదయం యెంత విశాల మయినది కావాలో, సంకుచితభావాలతో పూనుకుంటే అది యెలాగ నిరర్థకం అయిపోతుందో, జీవద్భాషను విడిచిపెట్టి నిఘంటువు రాయడం యెంత శవాలంకరణమో దేశీయులకు బోధ

వడడం చాలా అవసరం. ఏది జరిగినా యేది జరగక పోయినా నేనిది మాత్రం చేసి తీరతాను. మీరు చూస్తారు"

పంతులుగారీమాట ఉచ్చరించాటప్పుడు వారి ముఖంమీద దివ్య తేజస్సు మెరిసిపోయింది.

తరవాత పంతులుగారు, కుర్చీలో చేరబడి వొక్క క్షణానికి చిత్తాన్ని సమాహితం చేసుకున్నారు. ఈలోపుగా నేను పలకమీద వొక ప్రశ్న రాసి వారికందించాను.

నారచన లెంతో వుబలాటంతో చదివే ప్రియమిత్రులు, భావరాజు వేంకటకృష్ణారావు పంతులుగారు నాలుగైదు మార్లు నాకొక సలహా చెప్పుతున్నారు; కాని దాన్ని నేనంతవరకూ అంగీకరించలేక పోతూ వచ్చాను. అయితే: ఇటీవల రామమూర్తి పంతులుగారికి రాసి యీ విషయం పరిష్కరించుకోవా లనుకుంటూ—దీనిసందర్భంలో కూడా శ్రద్ధ చెయ్యలేక పోయాను.

"రాశాను"

"క్రోసెడు దూరం"

"బాగావుంది"

"అది చూసి వొకడు"

ఇలా రాయడం మంచిది కాదంటారు కృష్ణారావు పంతులుగారు. "వ్రాశాను" "క్రోసెడుదూరం" "బాగా ఉంది" "అది చూసి ఒకడు" అనవలెనంటారు వారు. "అసలు వ్యావహారిక భాషను ప్రవేశపెట్టిన రామమూర్తి పంతులుగారు మీరు రాసినట్టు రాస్తారా?" అని కూడా అడిగారు.

రామమూర్తి పంతులుగారికి నేను రాసి చూపించిన విషయం యిదీ. దీనిమీద పంతులుగారిలా సెలవిచ్చారు.

"సుబ్రహ్మణ్యశాస్త్రి రాసినట్టు రామమూర్తి రాయడు. రామమూర్తి రాసినట్టు సుబ్రహ్మణ్యశాస్త్రి యెందుకు రాయాలి? కృష్ణారావుగారిని మీ రిలా అడగండి. నేనడగమన్నానని మరీ అడగండి. ఇందులో తప్పు లేమిటు లేమిటంటారు? నేను రాయమన్నది శిష్ట వ్యావహారికం. శిష్టు లందరూ "రాశాను" అంటారు కాని "వ్రాశాను" అనరు. అనకపోతే లోపమున్నూ లేదు. నేను గ్రాంథికంలో పుట్టిపెరిగాను. ఆ వాసన యింకా నన్ను వదలలేదు. పూర్వులు వ్యాఖ్యానాలు వగైరాలలో వాడిన శబ్దాలను వాడడమే నా కలవా టయింది. మీరు శిష్టవ్యావహారికాన్ని స్వీకరిస్తున్నారు. అది చాలా మంచిపని. నేనిలా రాయకపోయినా మిమ్మల్ని ఆక్షేపించను. మీ రచనలలో నాటీ రుతే వుంది. మీరు వాడే శబ్దాలవల్ల ఆ నాటీరుకే భంగం కలగడం లేదు. "శిష్ట వ్యావహారికంలో వున్న భాష వాడాలి" అని మీరు జ్ఞాపకం వుంచుకున్నంతకాలమూ మిమ్మల్ని నేనే మీ ఆక్షేపించను"

ఈ సమాధానం కృష్ణారావు పంతులుగారికి కిష్ట మవుతుందో కాదో నేను చెప్పలేను; కాని నాకు మాత్రం చాలా వుత్సాహం కలిగించింది.

ఈ సమయంలో "వంట అయింది" దని మాతృశ్రీ గారి దగ్గిరనుంచి కబురు వచ్చింది. మడికట్టుకుని యిద్దరిమూ భోజనాలగదిలోకి వెళ్ళాము.

భోజనానంతరం మళ్ళీ మేడమీదకే వెళ్ళాము. పంతులుగారు ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్ వగైరా పాశ్చాత్య భాషల గ్రంథా లున్న బీరువా తెరిచారు. అందులో వున్నవన్నీ భాషాతత్వశాస్త్రానికీ, వ్యాకరణానికీ, ఆయా వాఙ్మయాల చరిత్రలకూ సంబంధించిన గ్రంథాలు. నేను సూదారాభంగా వొక పుస్తకం తీశాను. విప్పి చూడగా అది ఫ్రెంచి భాషాతత్వశాస్త్రానికి సంబంధించిన గ్రంథం. చాలా విలువయింది. ప్రామాణ్యం కలది కూడానూ. అందులో వొక పేజి అంతటా పెన్సిలుతో పెట్టిన కొంకిబింకిరిగీత లున్నాయి. ఇదేమని నేనడగడానికి ముందే, పంతులుగారు, వాటిని చూపిస్తూ యిలా చెప్పారు.

"మీరు, నాకుమారుడు సూర్యనారాయణ నెరుగుదురు. అతని కుమారుడు —ఏడెనిమిదేళ్ల వాడు— మీ రెరుగుదురు. రాజమహేంద్రవరంలో జరిగిన ఆధునికాంధ్రసభలో అధ్యక్షులవారి టేబిలుమీద కూచుని దీక్ష

తులుగారి లీలాసుందరి కథ చదివాడు. ఏం? బాగా జ్ఞాపకం......? వాడు గీశాడు ఆగీతలు, నేనోనాడు దీక్షగా వొక పుస్తకం చదువుతున్నాను. పక్కని కూచుని యెప్పుడు తెరిచాడో యిది చల్లగా గీసేస్తున్నాడు. నేను చూశాటప్పటి కొంత పేజి నిండిపోయింది. కాస్త ఆలస్య మయితే మరో పేజీకూడా అయిపోవును. అయితే: నన్ను చూసి, వాడు, తెల్లపోయాడు. ఏం చెయ్యను? పుస్తకం గొప్ప . చేసిన పని కలిసిరాదు. చేసినవాడు మనవడు. కోపం వచ్చింది; కాని వాత్సల్యంలో లీనం అయిపోయింది. చెయ్యెత్తాను; కాని వెళ్ళు వాడి ముంగు రులు సవరించాయి. ఎంకెందుకూ? కొట్టలేకపోయాను. గదమాలేకపోయాను. కళ్ళెర్ర చెయ్యడం కూడా సహించి కాదు. కాని కొంతసేపటికి గాంభీర్యం తెచ్చిపెట్టుకుని "శ్రద్ధగా చదువుకుంటూ వుంటే,—ఆపుస్తకం చదివి గీత గీటంతవరకూ చదువుకుంటూ వుండు—అప్పుడు పుస్తకం నేను చదువుతా నంటే నిన్నెప్పుడు కొట్టను. ఏం? వింటుం టావూ...?" అన్నాను. దీంతో వాడికి ప్రాణాలు కదుట బడ్డాయి. వెంటనే—వాడు చాలా చురుకైనవాడు లెండి. ఉచితమనది తెలుసు గానీ తెలిసినవం చెప్పుతాడు. ఏమీ సందేహం లేదు. వెంటనే లెంపలేసుకుంటూ పట్టిం చి "చదువుకుంటా" నన్నాడు. నాకాంక్షలేవో నుమ యేమయిపోయిందో పోయింది. హృదయం కండెంగ మయిపోయింది. అంతనే వాణ్ణి వొళ్ళోకి తీసి తీసుకుని హృదయానికి హత్తుకుని "సరే, చదువుకో" అన్నాను. వాడికి కూడా భయం పోయి పూర్తి ప్రేమానంద గించి. వెంటనే దిగిపోయి సుబ్బుతూ కింకే వెళ్ళి యాడు. వాడెప్పుడేనా యిాబీమివా దగ్గిరికి వచ్చి నప్పుడు "ఏమండీ మీరు చదువుకునే పుస్తకం యింటిలో వుంది కా?" అంటూ వుంటాడు, నాకేమీ సందేహం లేదు. వాడు అంతటివాడు వపుతాడు"

ఈమాటలు చెప్పాటప్పుడు పంతులుగారి కళ్ళల్లో ఆనందం సుడితిరిగిపోయింది.

తరవాత వొక్క అరగంటదాకా ఆమాటా యిా మాటా చెప్పుకున్నాము. ఆసమయంలో డాక్టరు పోచి రాజు వైకుంఠంపంతులుగారూ, కెంబావి శ్రీనివాసరా వుపంతులుగారు వచ్చారు. నలుగురమూ డాబామీద కూచున్నాము. పంతులుగారు వారికి నాసంగతి స్వయం గా చెప్పారు. నేను రాసిన ప్రేమపాశం సంగతి యెత్తు కుని దానినిగురించి వారితో చాలా ప్రీతితో మాట్లా డారు. మరికొంతసేపటికి పంతుళ్లవా రిద్దరూ కచేరీలో పని వుండి వెళ్లిపోయారు. రామమూర్తి పంతులుగారు చెప్పగా వారి వెంటనే నేను వూళ్లోకి వెళ్లాను.

నలుగురు యువకులు కొత్తగా చందాదారు లయి నారు. డాక్టరు పోచిరాజు వైకుంఠంపంతులుగారు ౫-౦-౦ విరాళం యిచ్చారు. జి. భాస్కరరామచంద్రరావు (ఉల పభద్ర) దొరగారూ, కెంబావి శ్రీనివాసరావుపంతులు గారూ విరాళాలు వాగ్దానం చేసి "వారం పదిరోజుల్లో పంపుతా" మన్నారు.

పొద్దు గూకింది. చీకటి పడింది. వసకి వచ్చాను. పంతులుగారు లఘువుగా ఫలాహారమూ, నేను భోజనమూ చేశాము.

మళ్ళీ యథాప్రకారంగా మేడమీదకి వెళ్ళాము.

ఎందుకో పండితుల ప్రస్తావన వచ్చింది. పంతులుగారు, ఆపండితుల అపప్రయోగాలు విమర్శిస్తూ ఎంత విలవయిన పాఠాలో చెప్పారు.

మాటల్లో మాట మన తెనుగువారి దేశసేవ ప్రస్తా వన వచ్చింది. ఎన్నో సంగతులు వెళ్ళిపోయాయి. ఈ సందర్భంలో పంతులుగారు హృదయవిదారకమైన వొక సంగతి సెలవిచ్చారు.

అది తలుచుకుంటే యిప్పటికీ వొళ్లు జలదరిస్తోంది.

ఓఢ్రుల దురాక్రమణం సందర్భంలో మనం చూపిన ఔదాసీన్యంవల్ల—కాంగ్రెస్సుపేర ప్రదర్శించిన చచ్చు ఔదార్యంవల్ల శుద్ధాంధ్రసోదరీసోదరులు సుమారు మూడులక్షలమంది ఓఢ్రరాష్ట్రంలోకి లాగివెయ్యబడ్డారు.

దీనివల్ల వచ్చిన ఆప త్తేమి టంటే?

మనతో పాటు మెజారిటీసౌకర్యా లనుభవించవలసిన మూడులక్షల తెనుగువారు ఓఢ్రుల పంజాలో చిక్కు

కుని మైనారిటీలో పడిపోయారు. తద్వారా—యిక్కడ— మనకి కూడా అరవలమొదట మైనారిటీ వచ్చింది.

ఇంతే కాదు.

దీనివల్ల మానధను లైన శ్రీరామమూర్తిపంతులు గారికి, నమ్మి, ప్రాయం అంతా గడిపిన వూళ్లో—పది వేలు పోసి కట్టుకుని యాభై యేళ్లనుంచి కాపరంవున్న యింట్లో వుండే యోగం లేకుండా పోతోంది.

సంగ తేమిటంటే?

౧౯౩౬ వ సంవత్సరం ఏప్రిల్ నెల మొదటి తేదీని పర్లాకిమిడిపట్నం ఓఢ్రరాష్ట్రంలో చేరిపోతుంది. అయితే పంతులుగారు ఓఢ్రరాష్ట్రీయవారు లనిపించుకోడానికి యిష్ట పడడం లేదు.

వారు సెలవిచ్చిం దిదీ.

"కొన్ని గడియలలో ఓఢ్రరాష్ట్రీయచ్ఛాయ అలుము కుంటుం దనగా, నేను, పర్లాకిమిడి విడిచిపెట్టి మద్రాసు ప్రెసిడెన్సీలోకి వచ్చేస్తాను. అయితే పర్లాకిమిడి స్టేషనులో రైలెక్కను. పాతపట్నం వెళ్ళి, ఏటిలో స్నానం చేసి, పర్లాకిమిడి మళ్ళీ మద్రాసుప్రెసిడెన్సీలో చేరితే సరే లేక పోతే ఆవూళ్లో—బతికివుండగా నేనా వూళ్లో అడుగు పెట్ట నని కంకణం కట్టుకుని రైలెక్కుతాను. అయితే: రైలెక్కి యేవూరికి వెళ్లడం? ఈవృద్ధాప్యంలో నా కెక్కడ సుఖంగా వుంటుందీ? భాషాపరిశ్రమ చేసుకో డానికి నాకేవూళ్లో అవకాశా లున్నాయీ?"

పంతులుగారు తల వూపుతూ ప్రశ్నార్థకంగా చూశారు.

వెంటనే నేను, మారాజమహేంద్రవరం దయచెయ్య వలసిం దని ప్రార్థించాను. "మావూళ్లో గౌతమి పేరిట పెద్ద పుస్తకభాండాగారం వుంది. మీకుమారుడుగారు మావూళ్లోనే వుద్యోగంలో వున్నారు. తాను గీతలు గీసిన ఫ్రెంచి పుస్తకం పెద్దపెరిగాక చదువుతా నని మాట యిచ్చిన మీ మనమడుకూడా మావూళ్లో వున్నాడు. మీశిష్యపరమాణువులం మేము కూడా వున్నాము. గోదావరి వొడ్డు కావా లంటారా, ఇన్నీసు పేటలో వుండండి. విశాల మైన వీధులతో జనసమర్దం లేని స్థలం కావా లంటారా దానవాయిగుంటలో వుండండి, దీక్షితులుగారు షష్ఠిగడియలూ మిమ్మల్ని కనిపెట్టుకునే వుంటారు. గౌతమీభాండాగారం దగ్గిర కూడా చాలా మంచి యిళ్లున్నాయి. మీయిష్టం. రాజమహేంద్రవరమే మీరు దయచెయ్యాలి" అని నేను మరీమరీ కోరాను.

పంతులుగారు తలవూపారు. బాగుం దన్నారు. ప్రస్తుతం అంతకంటె మంచిది కనపడ్డంలేదని కూడా అన్నారు.

విశాఖపట్నంలో, కవిగారి షష్టిపూర్తిమహోత్సవ సభలో వుపన్యసిస్తూ, సభలో కూచునివున్న డాక్టరు పాలకోడేటి గురుమూర్తిపంతులుగారినీ, అగ్రాసనంలో వున్న న్యాయపతి సుబ్బారావుపంతులుగారినీ సంబోధించి నేనీ సంగతి చెప్పాను.

పంతులుగారి శపథం విన్నప్పుడు నిజంగా నాకు శరీరం పరవశం అయిపోయింది.

ఏమనుకుంటే యేమిటుందీ?

తెనుగువా డిప్పుడు భావదాస్యంలో మగ్గిపోయి ఆత్మ గౌరవం యెరక్కుండా వున్నాడు. పాముకోట్లో వున్న కప్ప కిలకిలగా గోముగా వున్నాడు.

ఆరాత్రి నాకు సరిగా నిద్రపట్టలేదు.

మర్నాడు—యిరవై ఆరో తేదీ వుదయం యెనిమిది గంటలవేళ పంతులుగారికి పాదాభివందనం చేసి, మాతృశ్రీగారికి కూడా నమస్కారాలు చెప్పుకుని, ఆగురు దంపతుల దీవనలు శిరసావహించి, స్టేషనుకి వచ్చి రైలెక్కాను.

రైలుకూడా నాలాగే మందకొడిగా వుండి ఎనిమిది గంటలకు పర్లాకిమిడిలో బయలుదేరింది పదకొట్టాక నౌపడా స్టేషను చేరింది.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

అహల్య

నెంపటి నాగభూషణంగారు ఎం. ఏ.

ఒకసారి...పొరపాటు—

రెండవసారి...గ్రహపాటు—

మూడవసారైతే...అలవాటు!—

ఈ లౌకికన్యాయం గౌతమునికి అనుభవం లోనికి వచ్చింది. కేవలము వైదికుడైన ప్రజాపతి, ప్రజనన విన్యాసశాస్త్రక్రమాన చేసి అనేకసార్లు చాలనట్లు, అంద చందాలు అన్నీ కుప్పగా కరువు పోసి, అహల్యను తయారుచేశాడు. సరస్వతితో సంసారగోష్ఠితో, బుద్ధి రావడంచేత కాబోలు, ఈమారు కూతురిమీద కన్ను వేయడం మానివేసి, మామగారి అధికారం చెలాయించు దామనే కుతూహలంతో, గౌతమునికి కన్యాధార పోశాడు... ఆ అమ్మాయి — అహల్య... అత్తవారింటికి వెళ్ళింది.

మునుగుడుపుల ముచ్చటలన్నా తీరకముందే, గౌతముడు మళ్ళా తపస్సులోకి దిగిపోయినాడు. భార్య ఉన్నది కనుక—సమిత్కుశాహరణాద్యుపచారాలు ఆమెకు అప్పగించి—తానేమో యోగనిష్ఠలో హాయిగా రేయింబవళ్ళు కూడా ఏకంచేసి...తపస్సు చేస్తున్నాడు. కాని—నవ యౌవనవికాసంలో, పచ్చని పసుపుపారాణులతో—అహల్య కాలు మిడుకుచున్నది, హృదయం ఉన్నట్టుండి పోయింది... దేవేంద్రుడు, దొంగ అవకాశం చిక్కించుకుని—కామాతురుడై, అహల్య అనాఘ్రాత పుష్పాన్ని—ధ్వంసంచేశాడు...సరిగా, నిధువనాంతసమయానికే, అక్కడికి, గౌతమునికి కూడా, ధ్యానస్మృతి వచ్చింది; ఎదుట భార్య కనబడలేదు; వెదుకబోగా—వనిత ఒడిలో—ఇంద్రుడు! ఆ నిష్ఠుర దృశ్యం తాను సహించలేకపోయాడు. వణికిపోతున్న అహల్య—విలపిస్తూ, విలవిలలాడి—పడిపోతున్న దేవరాజు!—గోచరించారు. ఇక—కాస్త తెప్పరిల్లకముందుకు, కోపం ఆగలేదు. ప్రాకృతుడిలాగ—తన తపం దానితో మంటగలసిపోయి—అక్కడికక్కడే లేచాడు. అడుగు నిలపడం వ్యర్థంగా, ఇంద్రుణ్ణి శపించాడు: శచీపతికి, ఒళ్ళంతా...అవే!...తర్వాత, అహల్యవైపు తిరిగి ఏదో అనబోతున్నాడు. ఇంతలో, మామగారు—బ్రహ్మ—సత్యలోకంనుంచి, గౌతమాశ్రమంలో, మనోజవంతో ఊడి పడ్డాడు. అల్లుణ్ణి ప్రసన్నుని చేసుకొంటూ:—"బాబూ, చాలా కష్టపడి, తెలివితేటలన్నీ వినియోగించి, ఇంత చక్కని అమ్మాయి—లోకైకసుందరి—తయారు చేశాను. కుమ్మరికి ఒకయేడు, గుదియకు ఒకపెట్టు అన్న మాదిరి, నీ శాపాయుధంతో, అంతా వ్యర్థం చేస్తావా ఏం? ఇంకో విషయం కూడా గమనించు:—

"సవిడంబం జగివాతెరన్ సుధయు రంభామోహన స్ఫూర్తి యూగిపులుప్—మందగతిన్ సితేభవిభుతీ రున్—దంతసంపత్తి విప్రవిలాసంబు—తగిన, స్వనస్తు చయసిద్భ్రాంతిన్, సురాధ్యక్షుడీ నవలా మకోనె, నేరి కేలకనియున్...నాతప్పె గాక ఇంతయున్."

—కనుక, నామీద గౌరవంపాటించు. ఆమె యొకవు మిగుచు—ఇది మొదటి తప్పు. నీవు ఆగ్రహిస్తే ఏలాగ? రెండు మూడు పొరపాట్లు చేసినా, ఏదో సర్దుకుపోవాలి గాని!"—అని, ఈధోరణిలో, కొంచెం భావకవిత్వం మజాతో, కొంచెం లాలింపుతో, కొంచెం అనునయంతో,—అల్లుడికి నచ్చచెప్పి, ఇది ఓపెద్ద తప్పుకాదని బుకా యించి, కాపురం మళ్ళా నిలువబెట్టి—తాను చక్కా బోయినాడు!...ఆ అమ్మాయినే, ఏమీ అనకుండా, ఎప్పుడు, అయినాయికదా...తెలిసిచేసిన పనే అని తెలిసీ కూడా,...గౌతముడు, మామ మాటను మన్నించి ఊరుకున్నాడు, మెదలకుండా!—అహల్యకు, నెల మసలిం డే: వారిని కన్నది......!

భార్యకు బాలింతతనం ఒడలిక తీరిన తర్వాత, ఓనాడు గౌతముడు సుముహూర్తం చూసుకుని, తన మీద కూడా, పంచబాణాల పదను పనిచేస్తుందని చూపించాడు!—మళ్లా పురుడు వచ్చింది......ఆడపిల్లకు—అంజన అని పేరు పెట్టారు...ఇంద్రుడి కొడుకును కూడా, ఎచ్చొట్టు లేకుండా, కన్న కూతురితో కలిపి, గారాబంగా పెంచుతున్నాడు, గౌతముడు!

—ఋతుస్నానం చేసి, పూజా పుష్పాలని సమకూరుస్తూ, ఉపవనకాసారపరిసరాల విహరిస్తూంది—గౌతమ ధర్మపత్ని......అప్పుడే ఉదయిస్తూన్న సూర్యుడు—ఆమెను చూసి, మనసు నిలుపుకో లేక పోయినాడు. తెల్లవార్లూ, పద్మినీ విరహవ్యథ భిన్నుడు కావడంచేత, పడుచుపిల్ల కంట బడటంతోనే, వెనుక ముందు ఆలోచించకుండా—క్రిందికి వచ్చేసి......

—మొదట కొంచెం బెదిరింది—అహల్య. బలాత్కరిస్తే పెనుగులాడ ప్రయత్నించింది...కాని, చివరకు—ఈక్రొత్త అనుభవం, ఆవేశంలో, పులకరించి, ఒళ్ళు మరచి పోయింది!

"అంత రతాంత తాంత తనుడై యినుడింతికి దెల్పి
వేగులాగంతయు, స్వాంతవీధిగని—యాడకు గౌత
ముడేగుదెంచి..."

—సూర్యుణ్ణి, గుక్కతిప్పకుండా తిట్టేసి, శపించి,...అతడు ప్రాధేయపడగా శాపం చురుకు కొంత తగ్గించి—శాపమోక్షం అనుగ్రహించి,—నానాగలభా చేసి, వదిలి పెట్టాడు. ...భార్యను ఏమీ అనలేదు. మామగారి మాట మీద, ఈతప్పు కూడా కాచి ఊరుకొన్నాడు, రవిని గట్టిగా దబాయించడంతో, ఆమె కూడా హడలిపోయి ఉంటుంది, ఇక చాలా జాగ్రత్తగా—ఎన్నడూ చిరుతిండికి ఆసపడకుండా ఉంటుంది—అని అనుకుని:

—అమోఘ తేజము వృథా అయిపోతుందా?...ఈమారు, సకాలంలో...సుగ్రీవుడు ఉద్భవించాడు!

ఇద్దరు పరాయి మొగపిల్లలూ, ఒక స్వంతకూతురూ?—కాని, గౌతముడు ముగ్గురినీ సమానంగా, అరమరికలేకుండా చూసుకుంటూ, హాయిగాఉన్నాడు...అహల్య, సాఫుగామారిపోయి, మనసు వీలైనంతవరకూ మార్చుకొని, వెనుకటి అనుభవాలు తలచుకొని పులకరించకుండా, భక్తితో, ఆపేక్షతో, పెనిమిటిని అనుసరించి ఉంటూన్నది......

ఇంద్రుడికి, తిరిగీ ఆమెమీద మనసు పోయింది. కథంతా తెలిసిఉన్నా, తనకైతే ఫర్వాలేదనుకున్నాడు...కనుసైగతోనే, తిరిగి ఆమెను లోబరచుకోవచ్చునని అనుకున్నాడు...కాని, పదేపదే కబురు లంపినా—లాభం లేకపోయింది. మనసులో కోరిక ఉన్నప్పటికీ, ఇక ఎన్నడూ ఆలాటిపని చేయకూడదని అనుకున్నది అహల్య...అసలు, బెదిరిపోయి ఉన్నదేమో—ఒప్పుకోలేదు.

నిరాకరించినకొద్దీ శతమఖునకు—రెపరెప మరీహెచ్చింది. మంచిగా సందేశమంపితే సమ్మతించనపుడు,—ఏ ఉపాయంచేతనైనా సరే లోబరచుకోవలసనే పన్నాగంతో, అర్ధరాత్రాన తొలిజాము కూతకూసి—గౌతముడు స్నానార్థం వెళ్లిన తర్వాత, నిదురమబ్బుతో, సరిగా గమనించకుండా, ఇంటి యజమాని కదా అని, నిశ్శంకతో—ఒరిగి ఒప్పుకున్న—అహల్యను......

కొంత తడవకు,—ఎవరో, ఏమిటో తెలుసుకొన్నది...కాని ఏంచేస్తుంది. తలవని తలంపుగా కలిగిన అనుభవానికి పరవశ అయింది...భర్త వస్తాడేమో ననే భయంతో, తొందర తొందరగా ఇంద్రుణ్ణి—సాగనంపి— ఏమీ ఎరుగనట్లు నిదుర పోయింది!

కాని, వాళ్ళ చిన్నకూతురు అంజన, ఇదంతా గమనిస్తూనే ఉన్నది. బ్రహ్మజ్ఞానియైన గౌతమూపత్యం కనుక, పాపాన్ని కప్పిపుచ్చలేక,—తండ్రి రావడంతోనే అంతా చెప్పేసింది...అతను మండిపడి, భార్యను శిలవై పోమని—శపించాడు...

పునః అంతర్యత్ని అయిన అహల్య—తాను తెలిసి చేసిన తప్పుకాదనీ, అంతా ఇంద్రుడి కాపటికమనీ, చెప్పి, మన్నించి అనుగ్రహించమని, చాలాదీనంగా వేడుకొంది: కాని, అతడు ఒప్పుకోలేదు...కన్నీటిజాలుతో, గాద్గదికంతో—కన్న పసిపాపని, గౌతమునిచేతుల్లోకి అందిచ్చి—మిగతా పిల్లలతో బాటు సరిరక్షించమని చెప్పి—హాయిగా మారి పోయింది!

"శతక్రతుడు...శతానందము లొంది పొంద, జననం బితడొందుట"—శతానందుడు—అనే పేరు పెట్టాడు, మహర్షి, ఇంద్రుడి రెండో కొడుకుకు—

—కావలసి వరించిన భార్యనే, అలా చేసినప్పుడు, ఎరువు తెచ్చుకున్న కడుపుతీపి మాత్రం మిగులుతుందా? ఆడపడచును, తోడబుట్టినవాళ్ళు శపించారు. వాళ్లని

గౌతముడు శపించాడు!...అంతతో—ముగ్గురిపిల్లలతా లూకు బాధ్యతా—విడిపోయింది. మిగిలిన పసిపాపను—శతానందుణ్ణి—జనకరాజర్షి దగ్గర కొలువుకు కుదిర్చాడు.

చేతులు జోడించుకుంటూ, వెనుదిరిగి చూడకుండా, హిమాలయం వేపు దోవతీశాడు, యకాయకీ. తీరికగా కూర్చుని, రాముడు ఎప్పుడు అవతరిస్తాడా—తాను తిరిగీ ఒక యింటివాణ్ణి ఎప్పుడౌతానా అని, తహ తహలాడి పో మొదలుపెట్టి ఉంటాడు, ఒహుశః, కిమ్మన్కొన్న క్రోధ జ్వాలలు కొనలు ముడిచిన తర్వాత!...సంయమి ప్రవరు డైనా, గౌతముడు మాత్రం, ఈ విషయంలో సామాన్య గృహస్థులాగానే ప్రవర్తించాడు!

* * * *

* * * *

(౧) శాపం తాకిడికి వొళ్లంతా చిల్లులుపడి, శతానందుడు, తిరిగి స్వర్గం చేరుకు నేందుకు మొగమోడి, గౌతమాశ్రమ పరిసరాల్లో తలదాచుకు నేందుకు చూశాడు. కాని, శుద్ధ బ్రహ్మచారులైన శిష్యులందరూ, ఈ దృశ్యాన్ని చూస్తూ వెడిపోతూన్న సంగతి నుహర్షి గ్రహించి, అక్కడనుంచి సాగనంపాడు బలవంతాన—అశ్వినులచేత వలసిన చికిత్సచేయించుకో మని.

(౨) వాల్మీకిరామాయణం ప్రకారం,—గౌతముడు—అహల్యను రాయి వై పొమ్మని—శపించలేదు. రూపం మారలేదు. కాని శాపవశాన, ఎవరికీ కనబడకుండా, ఆ దుమ్ములో అక్కడే పడియున్నది.

కాని పద్మపురాణంలో—"సాతతస్తస్య రామస్య పాదస్పర్శాన్మహాత్మనః—అభూత్స్వరూపావనితా సమాక్రాంతా మహాశిలా—" అని స్పష్టంగాఉన్నది. రామాయణ వ్యాఖ్యాతల అభిప్రాయాలుకూడా—ఈవిషయంలో—పరస్పరమూ విరుద్ధంగా ఉన్నవి.

గిరీశబాబు "పాషాణి" లో అహల్య—మనిషి కాదు, మనసు రాయి అయిందని విచిత్రంగా నిరూపించాడు. మాతృత్వసిద్ధి—స్త్రీ స్థితికి పరమావధి—అనే సిద్ధాంతాన్ని ఆధారంగా తీసుకుని. కాని అహల్య చీకటి తప్పు—బుద్ధిపూర్వకంగానే చేసింది—అని ఘట్టిగా అనడానికి వీలులేదు...రెండునాళ్లు ఓపికపట్టి ఊరుకొని, చివరకు ఏదో ఘట్టిమునిగినట్లు—శాపాయుధం ఝళిపించిన—గౌతముని చేతకూ—అట్టే అర్థంలేదు.

(౩) వాల్మీకి రచనలో—అహల్యకథ ఇంత విపులంగాలేదు. ఇంద్రుడు అంటుపరచినది— ఒకసారే నని ముక్తసరిగా వదలిపెట్టేసినాడు: పైగా, శతానందుడు—గౌతముని ఔరసుడనికూడా— రామాయణోక్తం:—"అహల్యా జైజారి"—అనే విశేషణరూపం ఇంద్ర పర్యాయంగా—బ్రాహ్మణములలో—ఉన్నది. కాని, అహల్యకు క్షేత్రవిశేషమనే అర్థమే అక్కడ అనువర్తించేది. అదీకాకుండా, వైదికుల ఇంద్రుడు—శతమన్యువు కాని, శతానందుడు కాడు......

* * * *

* * * *

అహల్యకథ అంతా విపులంగా— సమీరకుమార విజయంలో ఉన్నది!

శ్రీహర్ష, శ్రీనాథ, నైషధములు

ఉభయభాషాప్రవీణ దువ్వూరి సూర్యనారాయణమూర్తిగారు

ఇరువురును లోకప్రసిద్ధులే, ఉభయులుపాసించినది వాగ్దేవతయే. కాని "ముఖేముఖేసరస్వతీ" అన్ననుడి పైకవిపలనిలకులయందు బింబించుచుండును. ఇందొకరు గీర్వాణభాషాయోషామతల్లికి సుపుత్రులు. మఱియొకి రాంధ్రవీరరాణి గర్భశుక్తి. ఉభయులును సమకాలికుల స్వప్రతిభాశేముషీ విశేషముచే దలలూపంజేసినవారే. పవిత్రనలచరిత్రమునే ప్రబంధరూపమున రచించి యపష్యషితామృతమును భూలోకసహృదయకేదారముల వర్షించిన రెండుజలదములివి. బ్రతుకు దినములలో "అశేషశేముషీమోషమాషమశ్నామి" అని యమూయకత్వముగా నిరాడంబరమూర్తియై స్వర్ణపథమును జొరంబడినవారొకరు. "కవిరాజు కంఠంబుఁ గౌగిలించెనుగదా! పురవీధినెదు రెండపొగడదండ" అని పొక్కి— యశ్రుభోజనముతో, చూచెడి దిక్కు—లేక, బిగిసిన యినుపసంకెలతో నమరపురి కరుదెంచిన వారొకరు. ఎట్లున్న నేమి? తమజన్మసార్థక మొనరించుకొన్నారు. తరించినారు. తేజోగోళమున సెన్నటికైన నీ రెండురిక్కలును కన్నుల

మిఱుమిట్లు గొలుపుచు మెఱసిపోవలసినదే గాని తిరోహితములు గా నేరవు.

హర్ష నైషధమును తెనిఁగించినవాఁడు శ్రీనాథుఁడు. ఈ కృతుల విషయమై యిదివరకే కొన్ని విమర్శనములు బయలుదేరినవి. కాని వాని కంటె నేరీతినైన కొన్ని నూతనాంశములఁ దెలుపు నూహతో నీ వ్యాసము వ్రాయఁబూనితిని. ఆ యంశములు గుణదోషములలో నెవ్వియో కావచ్చును. శ్రీయుత వేదం వేంకటరాయశాస్త్రి ప్రభృతులు కేవలము శ్రీనాథుని కృతిలో నచ్చటచ్చట నున్న గుణాగుణము నే లఘువుగా నేరి చూపించియున్నారు. తత్పరశేషముగా. "ప్రమాదో ధీమతామపి" అన్నరీతిని మనసున నిడికొని యాంధ్ర నైషధములోఁ గలలోపములను నాపఁదోచిన రీతిఁ జెప్పఁదలఁచితిని. గుణములనే చూపుటవారికంతు దోషములనే చూపుట నాయంతున్నైన నగు గాక.

శ్రీనాథుని యాంధ్రీకరణము కవిత్రయము నాంధ్రభాషాపరీకరణమువంటిది. సంస్కృతమూలమునఁ బదిరెండు సర్గలు. ప్రతి సర్గకు నూఱుదాఁటిన శ్లోకములున్నవి. కాని శ్రీనాథుఁడు "అభిప్రాయంబు గుఱించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యంబాదరించి యు, శబ్దం బనుసరించియు, నవౌచిత్యంబు పరిహరించియు, రసం బుఁ బోషించియు" నీగ్రంథము వ్రాసితినని ప్రతిజ్ఞ చేసియున్నాఁడు. ఈతఁడు ప్రథమసర్గయందును నలువదిశ్లోకములకుఁ దెనుఁగు కాకుండ విడిచిపెట్టినాఁడు. అవన్నియుఁ బైవిశేషకవ్యములోఁ జేరినవే యని చెప్పుటసాహసము. దీనిని బట్టి యొకవంతు విడచి యెందువంతును తెలుఁగుచేసెనని యనవచ్చును. పెక్కుచోటుల సంతతమైన ఘట్టములఁ జొనిపి మెఱుంగులు దిద్దినాఁడు. విడిచిన భాగములో నొక యైకదేశముల గ్రహించి యొకవిధముగా నితని ప్రజ్ఞ నెఱవేరెనని యుఁ జెప్పవచ్చును. లేదనియుఁ జెప్పఁదగును. ఎకదేశగ్రహణము చేయక మొత్తమును జూచిన నో నీతినిపట్టుదల కొంతవఱకైనదే మోయని నాయభిప్రాయము. ఈ సంగతి గుఱుపుపఱుతును...

(1) అభిప్రాయంబు గుఱించుట.

ఈ విషయమై మూలములోని హృద్యములైన యభిప్రాయముల విడిచినను, చేర్చవలసినచోట సొంతము గాఁ జేర్చుచున్నను ప్రతిజ్ఞ నిర్వహింపఁజాలకపోయినట్లే గదా? స్థాలీపులాకముగా కొన్నిటిని పరిశీలింపుదము...

"హా కేర్యదాక్రామిపదైక కేసంఖం। పదైశ్చతుర్భిః క్రమతేపతస్యనః
త్రపాహరీణామితి నమ్రితాననైః। న్యవర్తితైరర్ధనభః కృతక్రమైః"

ఇందు రమ్యముగా గుఱ్ఱముల గమనవైఖరిని వర్ణించినాఁడు. ఒక్కపాదముగలవాని (అనగా సూర్యుఁడు) యాకాశమంతయు నాక్రమింప మనమును హరియను పేరునుబూని (అనగా హరిపదశ్లేషచే గుఱ్ఱములు) నాలుగు పాదములు గలిగియుండి యాకాశమునంతను గాదుగదా! నభోమధ్యమునుగూడ నాక్రమింపలేకపోయితిమి. సిగ్గుసిగ్గు. అని తలలు వంచుకొన్నవని భావము. ఈ తలవంపుగూడ నాజాతికి తగినలక్షణమే. దీనివలన భూమిమీఁద పాదములను మోపకయే వాయువేగ మనోవేగములతో నా గుఱ్ఱములు నిర్గమించుచున్నవని ధ్వని. మఱియొకటి.

"దినేదినే త్వం పరిశేధిశేధికం। పునఃపునర్మూర్ఛచతాపమృచ్ఛచ
ఇతీవ పాంథాన్ శపతః పికాన్ద్విజాన్। సఖేదమైక్షిష్టస లోహితేక్షణాన్"

ఇందు కోకిలకూత నెంతమనోహరముగా నూహించెనో? ఓ పాంథుఁడా! నీ వాకరోజుకన్న మఱియొకరోజు దనారిపొమ్ము. మూర్ఛలో మునఁగిపొమ్ము. తాపము నిన్ను మాడ్చివేయుగాక. అని కోవెలకన్నెఱ్ఱజేసి పాంథుల శపించుచున్నదఁట ఇట్టివి యెన్నియో గలవు శ్లోకసంఖ్య మాత్రముదహరించెదను.

మొదటి సర్గలో—౨౫—౫౧—౭౧—౧౦౧ శ్లోకములు
రెండవ సర్గలో—౧౧—౧౯—౨౭—౨౮ ,,
మూడవ సర్గలో—౨౧—౨౩—౬౪—౧౧౧ ,,
నాల్గవ సర్గలో—౨౦—౨౧—౩౬...౧౧౬ ,,
ఐదవ సర్గలో—౫౩—౭౬—౭౯—౧౧౧ ,,

ఈ శ్లోకములు తప్పక తెనుఁగులో నుండఁదగినవని నానమ్మకము ఇట్లె ప్రసంగ్రరయంగును నెంచి చూపవచ్చును. వీనినన్నిటిని విడిచినాఁడు. ఈ విడుమటలోఁ గొన్ని స్థలములలో నొకవిషయమును రెండుపర్యాయములు చెప్పిన మూలశ్లోకముల విడిచియున్నాఁడు ఇది ముఖ్యమైనదే యాడుఁడు .....

"స్వకేళివేశస్మి ।దితేంసుతో। నిజాంశదృక్ష్విద్ధితే పద్మసంపదః" ౧—౨౩.

"సరోవసంతె దృష్టైః విర్జితం। ఒతాస్మితే నైషవిధేరిం శ్రియః
పతిఃపరం థిషయుపోమహీయసీ। దాననస్యోపము తే దరంద్రతా" ౧—౨౪.

వీనియందు పైశ్లోక భావమునే రెండవదానియందును వర్ణించినాఁడు. "పునరుక్తమర్థం పునర వ్యాహ" అని వ్యాఖ్యాకారులుగూడ వ్రాసిరి. ఇట్లు మొదటిసర్గలో ౩౨—౩౪ శ్లోకములు భావైక్యముకలవగుటచే నొకదానిని విడిచినాఁడు. ఇయ్యది యభిప్రాయము గుఱించుటయే యగును. కాని యీ నియమము చివరవఱకు పరిగణించినట్లు కనఁబడదు. మూఁడవయాశ్వాసమున నింద్రునిచేఁ బంపఁబడిన దూతికలు దమయంతియొద్ద నమరాజు గుణములు మిక్కుటముగా వర్ణించుచుండ నామె వానిని వినలేక వారితో

"వేదములు నాల్గువేవేల। విధులఁ బొగడ
మనము వొగడెడివారమే!। యనిమిషేంద్రు
వేఁడికొనియెదఁ జెపురాకు। బోఁడి నిన్ను
హరిగుణస్తుతిసాహసి। కట్టంబుమాను"

అని యున్నది. ఇందున్న మొదటి రెండు పాదములే మరల, ఆ ౩—౧౩౦ పద్యమున వెంటనే వచ్చినవి.........

"శ్రుతినుతింపఁగ నీవు। నుతియించెదే? యింద్రు

నతివనీ సాహసి । క్ష్యంబుమాను"

ఈ పునరుక్తిలో సైద్ధాంతిని మానినను జాలబాగుండెడిదే. మఱియు నారదపర్వతులు నాకమున కింద్రుని దర్శింపఁబోయిరి. అప్పు డింద్రుఁడు నారదు నిట్లు ప్రశ్నించెను.........

"కారణంబేమి నడిమిలో । క మున నుండి
నరపతులురారు మునుపోలె । నాకమునకు"

ఈ ప్రశ్నకు సమాధానము వెంటనే రాలేదు. ఇంద్రుఁ డదే పనిగా నారదుని నడిగినాఁడు. వాని నన్నిటిని శ్రీనాథుఁడు పునరుక్తి భీతిలేక తెనిగించినాఁడు.

"రారిపు డి గ్పోటిక నశి
ధారామార్గమున ధరణి । ధవులెవ్వారున్"

ఇందు "శిధారామార్గమున" అన్నది పైదానివల్లనే గమ్యము. ఏమన నింద్రుఁడు పృచ్ఛకుఁడు. గమ్యస్థానము నూలదేహానంతరము పొందఁదగిన స్వర్గము. పోఫవాఁగు రాజులు. కనుక ప్రకరణమందే యుద్ధములలో చనిపోయిన రాజులను గూర్చి యింద్రుఁ డడుగుచున్నట్లు తెలుచున్నది. కాఁగా పునరుక్తమనక తీరదు. దీని వెనుక మరల వస్తృపేషణముగా

"ఏలొకో మాగ్సహంబులకు । నిప్పుడు రాకు మునీంద్రభద్రశుం
డాల సమానులైన నర । నాథసమూహులు"   ఆ ౩-౧౧

అని వ్రాసెను. ఇందును మిగిలిన పాదములలో "యుద్ధమునఁ జచ్చి" అను విశేషముతో మొదిటదానికి పునరుక్తముగదా? ఇది శ్రీనాథుఁడు తెచ్చిపెట్టుకొన్న పెంపు. ఆ వెనువెంటనే మరల పునరుక్తిగా

"అసిశితాశిధారా సమరాంగణభూముల ద్రెళ్లి........
....సూర్యపథంబున నేగి చెంచుచున్
.....................కాంతును మా భవనంబులందు తా
గంధ సమర్చనా ప్రభవమైన గురుత్వము పార్థివోత్తముల్"
ఆ ౩-౧౧

అని మరల చర్వితచర్వణము గా......

"అస్థిమఖులై యేలొకో నా
సభకిప్పుడురారు నృపస త్తములు..."

అని పాడినపాట పాడినాఁడు. ఇది యెంతమాత్రమును బాగుగాఁ గనఁబడదు. ప్రతిపాద్యవిషయ మేమియు లేనప్పు డిన్ని పర్యాయములు తల్లక్రిందు చేసి చెప్పుట శ్రీనాథుఁడు గమనించలేదు. ఇయ్యది యస్మదభిప్రాయము పైఁ బరాకున వ్రాసినవ్రాలగా నాకుఁ దోఁచినది.

మఱియు ద్వితీయాశ్వాసమందు దమయంతి మదనోపాలంభముఁ జేయుచు,.....

"కామ! పరమేష్ఠిని మనః । క్రౌర్య మెఱిఁగి
పుష్పములు నీకు నాయుధం । బులుగఁజేసె"   ౨-౧౨౬

అని యొకమారు చెప్పినది. ఆ వెనుక మరల

(౧) "తమ్మిపూఁజూలినీ యాజ్ఞ । హ మ్మెఱింగి
(౪) విరులు నీకాయుధములు గావించినాఁడు" ౨-౧౩౪

పై యభిప్రాయమునే వ్రాసియున్నాఁడు. ఇట్టివింకను జూపవచ్చును. ముఖ్యముగాఁ దాను ప్రతిజ్ఞ చేసి యుండుటచే నిట్టివి రాకుండ వ్రాయవలసిన బాధ్యత శ్రీనాథునిపై నున్నది. ఇట్టివి శ్రీహర్ష కావ్యమున కుప్పతిప్పలు.

(౨) అలంకారభూషణము.

అనఁగా మూలమునఁ గల యలంకారయుతశ్లోకములను విడిచినచో నీ ప్రతిజ్ఞ భంగమైన దన్నమాటే. అట్లని హృద్యములు కాని వానిని యవసరము లేనివానిని విడిచిన విడువవచ్చును. కాని రెండుమూడలంకారములుండిన శ్లోకములను త్యజించుట చింత్యము. అందు మఱీ నిషేధమునుగూడ కానఁబడదు. చూడుఁడు.

"అజస్రభూమీతట కుట్టనోచ్ఛ్రితైః"   స ౧-౫౯
"మహారథస్యాధ్వని చక్రవర్తినః"   స ౧-౬౧

ఇందు పద్మావస్య తిరేక శ్లేషాలంకారములు గలవు.

"సితత్వ గచ్ఛవిచలతా ముపేయుషః"   ౧-౬౨

ఇందు సాపహ్నవోత్ప్రేక్షాలంకారము లున్నవి. ఇట్లే ద్వితీయమున ౭౬ వ శ్లోకమున నను ప్రాసాతిశయోక్త్యర్థాంతర సమాసోక్తి రూపకాలంకారములును, తృతీయమున ౨౩ శ్లోకమున ధ్వనిసమాసోక్తులున్ను, ౨౪ వ శ్లోకమున ఛేకోపమోత్ప్రేక్షా వ్యతిరేకములున్ను, చతుర్థమున ౧౩ వ శ్లోకమున నుత్ప్రేక్షాతిశయోక్తులున్ను, ఇట్లే సర్గలన్నిటియందును నలంకారములుగల శ్లోకముల పరివర్తింపలేదు. వీనికర్థములు వ్రాసి తత్తదలంకారములలోని యందములు వెల్లడించిన విస్తృతమగును. వీనిని బట్టి నీతని యలంకారభూషణ మెంత వఱకు సరిపడినదో సహృదయు లూహింతురుగాక......

(౩) ఔచిత్యాదరము.

అనఁగా నీ యౌచిత్యమన్నది భాష ననుసరించియు తాత్కాలిక రుచి భేదముల ననుసరించియు సభ్యత ననుసరించియు గూడ నుండును. ప్రకృతమున సంస్కృతగ్రంథమును పదిమందికి సుబోధమగు రీతిని దెనిఁగించుచున్నాఁడు గనుక సాధ్యమైనంతలోఁ బ్రసన్నత గలిగియుండవలెను. దానికిగాను శాస్త్రవిషయములను బరిత్యజింపవలెను. అభి కవులు సామాన్యముగాఁ దమ పాండిత్యద్యోతనార్థము దమ గ్రంథములందు పని బెట్టించుట మామూలు. మాఘుని శిశుపాలవధమే దీనికి తార్కాణము. సర్వసామాన్యులకుఁ దెలియునట్లు భాషాంతరీకరించుటయే ముఖ్యాదర్శముగ నిడికొన్న కవులట్టివానిని విడవలెను. శ్రీనాథుఁడట్లు గాక తెనుగుప్రత్యయములు జేర్చి పరివర్తించినాఁడు చూడుఁడు.

"ఇహాకమురసి పృచ్ఛాశంసి కింశబ్దరూప
ప్రతినియమితవాచా వాయసేనైష పృష్టః
భణ ఫణిభవశాస్త్రే తాతస్థానినా కా
విహితతుహివాగుత్తరః కోకిలో భూత్"   ౧౯-౫౦

"ప్రాతఃకాలము వాయసంబు ఫణి నాపత్యోక్త శాస్త్రంబులో
శాతక్ స్థానులు చెప్పుడెన్ని . .. కోకిల
వ్రాతంబిచ్చెఁ మహీతహీయని .. ."

ఇది వ్యాకరణశాస్త్రపరిచయమున్న వారికి గోచరమయి యా పైని సంతో మిచ్చును గాని సామాన్యులకేమియుఁ దెలియదు ఇట్టిదే మఱొకటి,

"తప్రియా మీమాంసకస్య న రాజానదిహాస్యతాం
ఇతి శో . . రాజానగహాస్యతా"
"యాతి తే స్తనక్షణ । మమరగత
రాజానదిహాస్యతాం । . . మాంసే
. . . స్తమి గతో । ద్వావ
రాజానదిహాస్యతాం . . ."

ఇట్టి . . . . తెలియదు
శేష్యకోష్ఠవరివా . . . . మఱియు

". . స్థితా . . । . . స్థితా . . .
బస్తి . . . । . స్థిక .
. స్థిక యస్తే । . . . .
సివా . వయ । . . . . ."

ఇందు మూలము కు కన్న శ్రీనాథుఁడు సర్వ ప్రసన్న యుఁడి యు లేదు . . . . కాఁబోలు. వీలున యానకీ ముల పరి . . . చాల బగఁడెడిది ఏమియున. విషయమా ! యనువ్యాను . . . . శృంగారపరిపూర్ణమై . . . . . తప్పగు . . . యూహరయేమా ! . . . . . భాష . . . శ్రీనాథుని యభిప్రాయముకాదు ఇది.

(4) శబ్దానుసరణము

అనఁగా మూలములోనున్న . . లనే యనుసరించి సాధ్యమైనంత వఱకు మార్పులేక క్రొత్తపదములఁ జేర్చక యుండుట ఈ మూల శబ్దానుసరణము శ్రీనాథుఁడు . . . . జేయలేదు. ఎందుచేత ! డు, ము, వు, లు. ప్రత్యయములు చేర్చి దాని లోనున్న . . . లకు సమానము లే వ్రాసినాఁడు. ఒక శ్లోకమునకు . . . . . యొక పదము, ... దానిలోని భావార్థబోధము మఱియొక శబ్దము వలనఁ గలుగుచున్నచో నట్టిదానిని విడువఁగూడదు. అంతయేగాని . . . . . . సమాసములఁ దప్పక యుండుట . . . . దీనికి తోడుగా . . . సులభముగ తెలియని వానిని తప్పక . . . ను. శ్రీనాథుఁడీ రెండువిధములుగాను నడువలేదు. చూడుఁడు ..

"అశ్రాంతి శ్రుతిపారపూరితరసనావిర్భూతభూరిస్తవా
జిహ్వాగ్ర ప్రణముఖౌఘకృష్ణి తనవ స్వర్గ క్రియా కేలిసా"

దీనికి..

"వేదాభ్యాస విశేషపూరిత రసనా । విర్భూత భూరి స్తవా
పాదగ్ర ప్రణమ ఖౌఘ విఘ్నిత నవ । స్వర్గక్రియా కేలిచే"

ఇందు చివఱ తృతీయావిభక్తి ప్రత్యయ మొందునకు ప్రసన్నత గానఁబడదు.

"గమికర్మీకృతనైక నీవృతః" . . "గమికర్మీకృతనైక నీవృతుఁడై" అను తెనిగింపు అనఁగా "పోవుట" అనెడి క్రియ . . . . నాడు . . . "గమికర్మీ భూతనానాదీ" . . మరల చెప్పె. "ఎడ . . . . . గోచరో . . ." "గోచరోదరిన్" . . . విచికిత్సా . . . . "స్వర్గ . . . . కార్య . . . " ". . . . . " చటుకొకు విడం . "చటుకొకు విడం . . ." . . . . . . "ఒక . . . వి . . . . . " ఇట్లున్నవి . . . కొన్ని క్లిష్ట మాసములైన పరివర్తనకు విడిచి నాఁడు . . . . మనియు శ్రీనాథునకు మూలము పై . . . . యుంచివేసి . . . పెద్ద . . . . తెనుఁగు ప్రత్యయములఁ జేర్చుచు నున్నదున్నట్లుంచిన . . . . ! "వ్యగ్ర బాహా ద్వ . ." అనుటకు ". . . . . . . హూనాం" . . . నంతనే యీ . . . . . . పొడిగి . . . . మనోహారికులు . . నము . . . "వెళ్లుట" . . . "గమికర్మీకృత" అను . . . . ! ఇట్టి మక్కికి మక్కి ప్రాంథిక . . . . పాడుచేయును. ఇది.

(5) అనౌచిత్య పరిహారము

అనఁగా మూలమందలి కథాభాగములో గాని, రసపోషణమందు గాని యనౌచిత్యములున్న వానిని . . . . . టుట. కథాభాగము ను దూరము . . . . యసందర్భపు . . . . . . మంచిదగు కథాభాగమున నీరసించుచున్నచోట చిన్నమార్పులు చేసినను . . . . . మోటుమాటల పలికించి నది. . . . . . . శృంగారమును వర్ణించినచో . . . . నుండును అసలు శృంగారమైన . . . . స్తనకలల తోను, నూరుకాండములతోను రమ్యముగా . . . . పైపద ములను . . . . వర్ణనీయము కాదుగాని . . . . కైన వీలులేని గుహ్యాంగవర్ణనము చేయుట రసాభాసము గాని మఱొండు కాదు. ఇచ్చట మూలము . . . . లేదు. చూడుఁడు.

"ఏదే నొక్క మనోహరాంగికముచే । నీయిందుబింబాస్యహే
లావర్యంబునఁ బిప్పలచ్ఛదము గెల్వంగాఁ దలంచెం జుమీ"

అ. ౩–౧౫౭

మఱియు కలియనుచరులచే శ్రీహర్షుఁడు నుడువరాని దుర్భాష లాడించినాఁడు. దానిలోఁ గొంతభాగము విడిచినను "సర్వకాల మైధునము మంచిది" పరదారసంగమము తప్పక చేయవలెను. అను నవిగూడఁ జెప్పించినాఁడు. చూడుఁడు—

"బుద్ధియైనయట్లు । భోగింప నేర్చుట
సారమైనబోధి సత్వమతము" ౭ ౨ ౫౫

"సౌఖ్యదములైన పరదారసంగమాది
పనుల నే చేయుఁ గోపిన ధర్మనులు" ౭_౭౪

ఇట్టిది యనుచితమే యాగురోపక చితమే యంకురోపిలం చుదు నీయిటుండనిం౦

"య మానప్రమదా స్వర్గభాగ్యస్త్రా గ్రీష్మర్
స్వరదండంగు"

ఈవర్గ నినంగ గుండెలు ఎగురుచున్నవి. ఇంత మొండికసితో వ్రాసిన మహాకవి తప్ప కవ్వనులేరు. ఇట్టి మూలకారుని లోటుల నీసేఁడు సవరించి కావ్యత్వమును నిలఁబెట్టుకొనవలసినది. అహా! ఇట్టి సుర్బోధను చేయుటకా కావ్యము?

"కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే కాంతాసమ్మితతయోపదేశయుజే"

అని మహాత్ములెందఱో ఘోషించినారు. పైవర్గములలో వేనిని సాధింప నిట్టిబూతుల బుంగ నసఁగియున్నాఁడో గదా? ఇట్టి వానిని ట్రీయాప్రజ్ఞ యెంతవఱకుఁ జల్లించుకొనెనో సహృదయుల కెరిక

(6) రసపోషణము

ఈ విషయమునఁ గూడ నీతనికృషి పరిపూర్ణము గాదని కొన్ని చిన్న ఘట్టములవలనఁ దెలియును. మొదట దమయంతి సృజించుటలో సిగ్గులజ్జలు లేని దానివలె చిత్రించి రసదృష్టి తగ్గించుకొన్నాఁడు. హంసచే నిషధరాజ్యములలోని నలు గుణగణముల వర్ణించి యాతనికి నీపై మిక్కుటముగు ప్రేమ గలదని చెప్పించి వెంటనే నలుని నేను పెండ్లాడెద నని దమయంతిచేఁ జెప్పించినాఁడు. ముఖపరిచయమైనను లేని మహారాజును ఈముచ్చి మహారాజకుమారికను వరించుట యనఁగ నే మాటలలో తెలిపోమ్మనా? ఎప్పుడెంత సిగ్గు మాపవలెను! ఎంత మూగివలె యుండవలెను! శ్రీనాథుని దమయంతి యిట్టేమియు నెఱుఁగదు. అట్టివారలకు మన్ననలు సఖురాండ్రుండవలెను. నాయికమ ప్రేమపూర్వగాఢముల జ్ఞాతం తప్ప మాటాడిన రసభంగమే. ఈసందర్భమున కాళిదాసుని పార్వతి, పెండ్లికుమారుని గురించి ముగ్ధభావముతో నున్నది. "లీలాకమలపత్రాణి గణయామాస పార్వతీ" యని పెద్దలతో వినుచు విననిదానివలె నటించినది. శకుంతల యుంగరము లజ్జను సాధ్వసమును బొందిన దుష్యంతునితో యిధుష్యంతు నమీపించుచున్న కాలఁదిని దొంగకోపముతో "యువామపేతం కము న్యాయయే కృత్వా..." యని పెద్దమొగముతో సఖురాండ్రను మందలించినది. ఆ వెనుక దమయంతి వలె నవామన్నియనక "కాత్వం విసర్గిశేష్వా..." అని గౌతమితో చెప్పగను చూడుమని గదిమినది. సదృష్టి యనగనిట్టిది గదా! శ్రీనాథుని దృష్టి పైసందర్భమున హంసదూత కృత్యనిర్వహణమునందే మగ్నమయి తద్వారా నలవర్ణనమునకే తావిచ్చినదిగాని దమయంతి వైపు తిరగలేదు. మరల హంస, సందేహనివారణార్థము తప్పక పెండ్లాడెదవుకాదా? అని యడుగఁగా ఆ ౨_౬౯_౭౦ పద్యములలోఁ బ్రమాణముకూడఁ జేసినది. ఈ ఘట్టమంతయుఁ జూడ "రాకరాక వచ్చిన యీ సంబంధం ఎక్కడ దాటిపోతుందోరా బాబూ" అని దమయంతి తొందరపడినట్లు కనుపించుచున్నది.

ఇంకను విరసముగా కల్పించిన కొన్ని విషయములను తెలిపెదను. మత్స్యకన్యలు రెండుమూడుచోట్ల కేళీవనములందలి సరస్సులో మూలమునలేని "మకరమీనమిళితశీకరశీకర మత్స్యకచ్ఛప మకరనిక"ములను క్రొత్తగాఁ దెచ్చిపెట్టినాఁడు. ఇంక నా చెలువైన విహారయోగ్యమో? గమనింపుఁడు. సముద్రములో నివసించు తిమింగిలములుగూడ నీరని చెఱువులో నెక వచ్చినవి కాఁబోలు. ఇది స్వాభావముగా లేదు.

మఱియు హంస నలుని సమీపించి యాతనితో మాటాడుటకు ముందు మూలమున

"భవితానవిచార చారుచేత్తదం | వ్యమితం మదీరితం
ఖగవాగియమిత్యతోపకిం నయదంతోన్య శీరగిరః" ౨_౧౫

అని చెప్పినది. దీనివలన నా చెప్పెడునది నీకు హితమేయనియు నేను పక్షినైనను మనుష్యవాక్యములతో మాటాడగలననియు, నీకు హితము చెప్పుచుంటినని గాన నది మనకు నిచ్చుననియు, కావున తోసివేయక వినవలెననియు ధ్వని. ఇయ్యది శ్రీనాథుఁడు విడిచినాఁడు. దీనివలన స్వాభావికము చెడినది. పక్షి మనుష్యభాషణములు మాటలాడుచుండ నలునకేమియు శంకయే కలుగలేదు.

మఱియు స్థానభృత్త్రకల్పనము గూడ శ్రీనాథుఁడు ప్రయోజించినాఁడు. ఆ ౨_౭౯ పద్యము ఆ ౫౬ పద్యము ఇందు మొదటిది పూర్వవర్ణనాసందర్భమున మహా ప్రగ్గిర నుపయోగించినాఁడు. రెండవదానిని దమయంతి స్వయంవరసభకుఁ బోవునపుడు సఖులు వీచు చామరముల చేవిను సందర్భమును మహా స్రగ్ధరగా జెప్పినాఁడు. ఇచ్చట నిట్టియోజస్సుగలవి ప్రయోగించుట కూడదు. కవిత్రయము వారట్టి వృత్తముల వీరరసఘట్టములందు గాని యితరములు చోటులవాడరు. ఈ గమనిక శ్రీనాథునిలో లేదు.

ఇఁక దుష్ప్రసమాసములుగూడ లేకపోలేదు. వేదము చదువుకొనెడి బ్రాహ్మణుల వర్ణించుచు బారెడి సమాసము పెట్టినాఁడు. విరహతాపముచే బాధపడునప్పుడు గూడ "కాలాంతఃపురకామినీకుచ..." అని ప్రారంభించి డబడబలాడు పదములతో సమాసములు గుప్పినాఁడు. ఆయవస్థలో నలుడు మహాయోధునివలె నటించుచున్నట్లుండును. బాధాజనకవస్తువిశేషమున కత్యంతకఠోరపదసంఘటన మనవసరమే గాని సమాసత్వమిచ్చుట రసభంగమును గలిగించినది.

సమాసముల పెంపీతఁడు కవిత్రయమువారివల్లనుండి గ్రహించెను. కాని వ్యర్థపదములు కుప్పతెప్పలు

"నలినాలీకమృణాలనాల లతికానవ్యప్రణాళీమిల
ల్లలనాలాపకథాసుధారసలీలాలోల చేతస్కులై"

ఇందు 'మృణాల' మన నేమియర్థమో "మృణాలనాలలతిక" యన్న నంతేయర్థమ ఇట్టివింకను జాలకలవు.

మొత్తముపై తాను పెట్టిన ప్రశ్నలన్నియు పూర్తిగా నెఱవేరిన వనియు, లేదనియుంగూడం జెప్పుటకు తావున్నను ప్రబంధములోని చెడుగు, దుర్నీతి యసభ్యములు మొదలగు వానిని గవ్వప్రజ్ఞాభంగము కాలేగని సమర్థించినవారికి నమోవాకములు దీనికన్న పాఠకులకు మంచి దెలిపి చెడ్డనుగూడ చూపి "ప్రమాదోధీమతామపి" అన్నమాట నడ్డువేసికొని శ్రీనాథుని గౌరవము దక్కించుట మంచిది మంచి పెబ్బరల నావిష్కరించుట విమర్శకులవంతైనను జాలమంది "ప్రతానా ముత్తమంవ్రతం" అని వ్రాయుటయందు బద్ధకంకణులై యున్నారు. ప్రకృతమున శ్రీనాథుని తప్పుదారులనే పైకిదీసి చెప్పనను నాతడు మూలముకన్న తీర్చి దిద్దిన హారంగు మెఱుంగులు చాల కలవనియు వానిని ప్రత్యేకముగాం జూపిన విస్తరమగుననియుం జెప్పుచు నాతని కవిత్వసంపదను జూపు రెండు పద్యముల నుదహరించి విరమించుచున్నాను

"బాలకుం జెక్కుటద్దముల్ప జ్జలం గోమలమందహాసకే
ళీలవమంకురింపదు వికాసముచాలదు నెమ్మనంబునన్
వాలికమిచుకన్గొనలవాకిట నల్లన సంచరించుచుం
జాలకి చాలగుంటువడెం, జారునిరీక్షణఖంజరీటముల్"

"ఊర్మిపంక్తుల నుయ్యాలలూగి యాడు
నపుట నయ్యనితమ్మి పూదేనెగ్రోలు
ప్రమదమునమాచు లీగెజొంపములదూఱు
నగుకేళికులాయశుద్ధాంతములకు"

తపస్విలోకం

మల్లాది రామకృష్ణశాస్త్రిగారు

తీరా బయలుదేర బోతున్నాము.

నాటకం చూద్దామనే అపేక్షకన్న...నలుగురు స్నేహితులమూ కలిసి సరదాగా కౌముదీవిహారం చేసి... ఏతొలిజాముకో ఇంటికి జేరుకునే ఆచారక్రమానికి వన్నె తెచ్చేదే, ఆ జలసా:

ఫోర్డు నిండిపోయింది. 'సెల్ఫు' ప్రయోగాన, కొంత సేపు స్పందించి. .విసుగుతో మౌనం దాల్చింది మోటారు. మారిస్ దగ్గర నేను ఒక్కడనే...నిలుచుని నిరీక్షిస్తూన్నాను: మారాజాబాబు ఇంకా కదిలిరాలేదు.

—జమీందారుడైన . వాళ్లపూర్వులు వెంకటాద్రినాయడి కాలాన వీరరావుతులైనా. బాబు, మా మిత్రమండలిచేత, 'ధొరవారు' మర్యాద ఎన్నడూ ఆశించడు: పరిహాసానికి కాదు కాని, ఓమాదిరి, ఆధునిక ఛోటా ఆనందగజపతి...ఆకారవైభవాన కాకపోయినా...అనుభవ రాసిక్యంలో...

అవరోహణంలో అడుగుకు రెండు మూడు మెట్లు క్షమిస్తూ...అమాయికపు పసిపిల్లవాడి బుల బొటంతో, అక్కడ...మాడుపాంతాన ఊడిపడి, పైసారిస్తూ...

'రెడీ' అన్నాడు నవ్వుముఖంతో బాబు: అప్రయత్నంగా అవహించిన ధూర్త వినయంతో, వినమ్రుడనై...కారు తలుపుతీసి...

'దేవా!.. ఇటు ..ఇటు' అన్నాను: ఆ ఉద్దండుడు, లోనికి విజయంచేసి...మెడ ఓరగా బిగిదీసి...లేని గరిమీసం మెలివేస్తూ...వీధినాటకంలోని వీర పురుషావతారంలాగా.

'హే మంత్రిసత్తమా! మనము రథాధిరోహణము జేసితిమి కదా.. మంచిది...మన రాజ్యంబున ఎల్లవారునూ సుఖులే. వర్షంబులు. .అమ్మోమ్మ్యయ్..... '

—సీటు వెనుకనుంచి నెమ్మదిగా చెయి పోనిచ్చి కంఠజాహంగా అన్చిన సిగిరెట్...చురుకు...పనిచేసింది ..గమనించి.. అందరూ విరగబడి..

. ఆనవ్వు సందడిలోనే . టెలిగ్రాం వచ్చింది... చదివిన క్షణంలోనూ కెలిడోస్కోప్‌లోలాగా...వన్నెలు తిరిగి పోయినవి...నవ్వు వచ్చింది. .కాగితం చేయి క్రిందకు దింపి...సదస్యులందరిని చూస్తూ...ఎవరితోనూ కాకుండా...

'బలే' అన్నాను. బాబు, కారులోనుంచి దిగి నాచేతిలోనుంచి...దాన్ని కమచుకుని...ఒక్క పార లో

చనవి...వికసించిన సుఖంతో...వెనుకకు విరుగుతూ... బిగ్గరగా...

'బల్ బాగే...' అని కాగితం జేబులో పెట్టుకున్నాడు...అందరూ మమ్మల్ని కన్నుమూసుకుని...అన్ని గొంతులలో...ఏక శ్రుతిలో...

'ఏమిటి?' అని గలభాగా అడిగారు.

'ఏమీ లేదు'...ఇదీ బాబు నిశ్చలమైన జవాబు.

'చెప్పవూ.. పోనీ...నీవైనా...'

'వీల్లేదు...' ఇక ఇద్దరమూ చూపులతో సంప్రదించుకున్న తరువాత. .

'దాచుకోండి...ఇంతకూ విశేషము ఏమీ లేదు కద...ప్రయాణం...'

'చెప్పలేం...ఉండవచ్చునేమో...' ఈ కొంటెతనం లో మోసపోకుండా నాకూ భాగము ఉన్నది.

'కారణం...'

'కార్య...కారణాలకి సంబంధం సంగతి...రేపెప్పుడైనా అన్నంభట్టు...కలలోకి వచ్చినప్పుడు...కలవేసి కనుక్కోండి...'

'మరి...ప్రయాణం ఉందా లేదా?'

'ఓ...కాని, నాలుక మాత్రం...మూసేయాలి...' 'ఏం అంటే కాదూ' అనే ప్రశ్న—చూపుకు, 'అవును...మాని తీరవలసిందే...ఇంతకన్నా నా' అని... నా 'వాగ్లెస్.'

'అయితే... మే మువరిం రాము'

'మన యిష్టమే...చవో...తౌరసే...దేర్ హాంటి...'

—ఏలూరులో బయలుదేరడమే కాని...ఆ వేసగి వెన్నెలలో, బెజవాడ రావడానికి...ఎంతసేపు కావాలి?

౨

—స్నేహితుడి ఆతిథ్యాన్ని స్వీకరించడం...మర్యాదకోసం కాకపోతే...భోజనం...మాకు నైమిత్తికాలలోది కాదూ...బాబు సూట్ విడిచేశాడు...ఇద్దరం... గబగబ మేడదిగి వచ్చేశాం, మిగతావాళ్లతో...

'ఇప్పుడే...వెంటనే తిరిగి వస్తాం...వచ్చేదాకా ఎక్కడకూ కదలవద్దు'...అని గట్టిగా చెప్పి...

మళ్లా అక్కడకు జేరుకునేటప్పటికి...పది దాటింది: హారన్ వేసి...అందరినీ కిందికి రప్పించి...ఎక్కడికో చెప్పకుండానే...తరలించాము...

అప్పుడు పట్టామో లేదో...ప్లాట్‌ఫారం మీద... మెయిల్ పరుగెత్తింది, ధసధనా...ఆగడానికి...

రెండు కంపార్ట్‌మెంటుల అవతల సెకండ్‌క్లాస్ కిటికీలోనుంచి తొంగి చూస్తూంది...అప్పుడే...ముత్యం...

నన్ను చూసి...నవ్వుమొగంతో చేయి విసిరింది... అందరమూ సమీపిస్తూండగా...

'హలో' అంది... నేను, నవ్వుతూ...

'నేర్చుకు పోయినావులే...పిల్లో...దిగు, క్రిందికి...' అన్నాను.

'ఉహుం మీరు లోపలికి రండి...'

'మర్యాదయేనా...పెద్దలందరూ...నిన్ను చూడడానికివచ్చి...ఇలా నిలుచుని...ఉండగా...'

'వారు కూడాను...'

'రారు... దేవిగారు...దిగి రాకూడదేం...?'

నానంక వేయి శరాల పెట్టు చురచుర చూసి...ఇక తప్పదనుకుని...తలుపు తీసుకుని...వచ్చింది.

'అందరూ...కులాసాగాం?'

'ఆఁ'

'ఏలూరులో చూశాను...మీకోసం...ఊళ్ళో ఉండరేమో అనుకున్నాను...'

'నిజమేలే...నీవు ఏలూరులో ఉన్నప్పుడు...నేనిక్కడ ఉన్నాను...'

'మరీ చోద్యం—మీది...'

'కావలిసి ఉంటే మనవాళ్లను అడుగు...ఆఁ...మరిచిపోయినాను...ఈమె...మిస్...లేక శ్రీమతి అని వేస్తున్నారా?...ముక్తామణి...ఫిలిముల్లోంచి దిగి...ఇక నిలవకుండా...యకాయకిని కలకత్తానుంచి వచ్చేస్తూంది... వీరందరూ...ఫలానా...ఫలాన్లా......భాయీలోగ్! పృథక్ పృథక్‌గా కరగ్రహణం చేయండోయ్...కలియు

బడక...రాజా సాహెబ్...ఏడీ...ఇంతకు ముందు ఇక్కడే ఉండాలే...'

'ఏడీ...ఏడీ' అనుకుంటూ...నిలుచున్న చోటునుంచి కదలకుండా అందరూ కలయదిరిగి చూశారు...

'వారు...ఎవరు' అని అడిగింది ముత్యం.

'మా...రాజాబాబు...ఎరుగవూ?'

'విన్నాను...వారుకూడా వచ్చారా?'

'అవును...ఏలా వెళ్లాడో...వస్తాడు...'

'...ఇంకా...టైము...ఎంతఉంది?'

'ఏం?'

'కాఫీ కావాలి...' [టీ పుచ్చుకో...'

'కలకత్తా వెళ్లినతరువాత కూడా...కాఫీ...ఉహుం'

'సరే...'

'కూలీని పిలవనా?'

'ఏం?'

'లగేజి'

'నేను...ఇక్కడ దిగను...ఇంటి దగ్గిర...అమ్మానాన్నా కనిపెట్టుకుని...ఉంటారు...'

నేను...ఆపేనంటే...ఏమంటారు?'

'ఏమైనా...సరే...ఉండను...'

'ముమ్మాటికీ...'

'ఉహుం...'

'నీ...యిష్టం...'

వెనుక నుంచి...అందుకుని, ఆమె వారించే ప్రయత్నానికి పూనుకునే వ్యవధిలేకుండా...ఓమోపెడుదండలు...మెళ్లో వేశాను...మాలలు అందిచ్చిన మాడైవరును చూసి తెల్లబోయి ఉలికిపడ్డ మిత్రబృందం అర్ధచంద్రాకృతిగా బారుతీరి...చప్పట్లు...హర్షిత్తించింది...ముత్యం దిగ్భ్రమతో...అలా...ఉండిపోయింది...కదలకుండా...

తొందరగా చేయిపట్టుకుని...ఆదుర్దాతో...'ఇక్కడవద్దు అరుగో...జనం వచ్చేస్తున్నారు...మూగుతారు...ఆర్...ఆర్...లోకి వెళదాము...' అని అంగీకారానికి నిలువకుండానే బలవంతాన నడిపించుకుపోయినాను...స్నేహితులందరూ, ఇంకొకడిని చొరనీయకుండా కమ్ముకుని వచ్చారు...వెయిటరును పంపి...సామాగ్రి దింపి పోర్టర్లు వెయిటింగ్‌రూమ్‌లో జేర్చే ఏర్పాటుచేశాను, ముత్యానికి తెలియకుండా...

టీ కప్పు...నోటికి అందించుకో బోతూంది...రైలు కదిలింది...ఇక...ఆపిల్ల పెంచిన రగడ...వర్ణనాతీతం...ఖండితనాయిక...ఫిల్మ్‌పోజులు...మాకు పట్టరాని నవ్వూ...

ఒయటికి...దోవ తీయబోయింది...నేను అడ్డంవెళ్లి, 'ఎక్కడికి' అన్నాను లాలనతోనే

'నాయిష్టం'

'నేనూ...రానా...'

'సంతోషించారు తెలివికి...ఘనకార్యం చేశాం గదా మన మేనసి...పోంగు: నేను...నడిచి అయినా వెళ్లిపోతాను...తెనాలి...'

'మరీ, మజా! నేనూ తయార్...వెన్నెల్లో చేతులు కలుపుకుని...'నీ మీద గీతాలు...నే పాడుకొనుచు...' ఊం...బయలుదేరు...'

'మీరు...నాతో...మాట్లాడవద్దు'

తల ఊగించాను..

'బెడ్డింగ్ అవీ...ఏవీ?'

'అదిగో అక్కడ' అని మాటాడకుండానే నిర్దేశించాను. ఆమె, వచ్చిన నవ్వును పొరలి పోనీయక...అంతలో...కోపంలోకి మార్చుకుని...

'నేనూ...అక్కడే ఉంటాను' అంటూ, ముందుకుపో, బోయింది. [అడ్డంవేసి...

రవివర్మ విశ్వామిత్రుడిలాగా...చెయి దర్వాజాకు

'వద్దు...ఇప్పుడు ఈ సంగతి తెలిస్తే...ఇంతరాత్రివేళా...ఇక్కడ ఊరంతా విరగబడి పోతుంది...నిన్ను చూడటానికని...'

'ఫరవాలేదు'

'అయితే...పిలుచుకు వస్తాను...'

—ముత్యం, ఇక పెంకెతనం చేయలేదు...తలవంచుకుని మా వెంట వచ్చేసింది...

3

కాని, మళ్ళా యింకో పేచీ...

ఏలాగైతే నేం, ధోకా యిచ్చి...ప్రయాణం మాని పించి, ముత్యాన్ని, బయటకు తీసుకునచ్చాము: ఇంకా మారాం చేస్తూనే ఉంది కాని,...అదో సరసం...అని మాకు తెలుసును.

ఒక కారు వెళ్లిపోయింది. మారిస్ మాత్రం ఉంది: —మాసరసను కూర్చోడానికి ఒప్పుకోలేదు: డ్రైవరుపక్క కూర్చోడం, నామోషీ: అయినా తప్పించుకాదు. పంతం నెగ్గించుకునేందుకు...ఆముదం తాగబోయే కుర్ర వాడిలాగా...అంతలో మళ్ళా...ప్రణయకోపం కులికే, సులోచన లాగా...ఎక్కి...ఒదిగి కూర్చుంది...

'ఇంకా...కృష్ణ...రాదేం.'

చాలా జోరుగా వెళుతూన్నది, కారు: ఓహో, మరిచి పోయినాం...తెనాలే అని చెప్పాం కాదూ ఒయలుదేరుతూ?...సమాధానం చెప్పడం ఎందుకని ఊరుకుని...మళ్ళా, మనసు మార్చుకుని, ప్రమాదం లేకుండా, కోమటిసాక్ష్యం పంపిణీమీద...

'వస్తుంది,' అన్నాను.

'యారు?'...తల కొంచె మావైపు మళ్లించి ధీమాగాఅడిగాడు డ్రైవరు...ముత్యం మావంక చూసింది నిష్ఠురంగా...

'ఏయ్...డ్రైవర్...' నేను తీవ్రంగా పిలిచాను. ఆతడు, తేలికగా...ఊదిసట్లు.

'ఎన్నా...సార్' అన్నాడు...నేనుయింకా, సీరియస్ గానే చూస్తున్నాను...గమనిస్తూన్న ముత్యం ముఖాన విజయభావం తాండవించినది...

'సిగరెట్' అని మీాదనుంచి విసిరివేశాను...లైటర్ అందిచ్చాను... అగ్నిహోత్రులందరీ అనుష్ఠాన పటుత్వాన...కారు, ఒక్కక్షణంలో ధూమధామమైంది...

'ఏయ్...' ముత్యం పిలుపు...ఎంత దార్ఢ్యంగా ఉంది! డ్రైవరు...ధూమకేశాన్ని ఆమె దిక్కుకే ప్రసరించి...తల నిలువుగా ఆడిస్తూ...

'ఓయ్...' అన్నాడు...

'ఆపు...'

—అర్థంకానట్టు...వినిపించుకుని, ఊరుకున్నాడు...

'స్టాప్'

'ఎందుకూ...ముత్యం?' నేను ముందరికి వాలి అడిగాను...

'ఆపమనండి'

'ఏం...'

'ఏం...ఏమిటి...వట్టిపొగిరు మోతులాగున్నాడు... పొగ నామీాదికే వదులుతున్నాడు...'

'పొరబాటు'

'అయినా...బ్రతకనియ్య దలచుకోలేదూ... కారు దేనికో కొడతాడు...'

'పరవాలేదు...ఆతడు సిద్ధహస్తుడు...'

'ఆఁ...మీాకు దొరికే రకాలందరూ ఇంతే...'

'అవును...మరి, నిత్యమూ, కలకత్తా...కొల్కొత్తా అనాలికాదూ...నుంచి, ముత్యాలు రాలుతాయా... మర్యాదస్థుడే...రాజా...గారి డ్రైవరు...'

'మీామాటలు నమ్మాలిసిందే...ఎవరైతేనేం...ఆపమనండి...'

'పోనిద్దూ'

'ఆపుతారా...స్క్రీమ్ చెయ్యనా...'

'ఏం లాభం...మాకు ఎవరికీ ఇక్కడ రికార్డింగ్ చేత రాదు...' ముత్యాన్ని ఎలాగైతేనేం నవ్వించాను. అక్కడితో అందరం సరదాలో పడిపోయినాం...సంభాషణ చాలావరకూ, నవ్వుల కలగలుపున ఇంగ్లీషులో నడిచినా, ముత్యం కూడా చొరవగా కలిపించుకుని, మామీాద, విశేషించి, ఆ అరవడ్రైవరు మీాదా, వాగ్బాణాలు ప్రయోగిస్తూ...ఆనందమయి అయిపోయింది... ఆతడు, ధోరణి పోలికను, అర్థంచేసుకున్నట్టు కోపం అభినయించినా... మరీ, నిర్లక్ష్యంగా విరుచుకుపడటం మొదలుపెట్టింది...ఆమె మాటల వెటగాటానికి...మనసులో మండిపడిపోతూన్నాడని తెలుసునుమాకు: కాని, అలాటి అవకాశం...వ్యర్థంచేస్తామా?

కారు ఆగింది, గేటుదగ్గర, డ్రైవరు, చప్పునదిగి. తలుపుతీసి, ముత్యం అడుగుకింద పెడుతూండగా సెల్యూట్ చేశాడు...ఆమె, సుల్తానాలాగా, తలకొంచెం పైకి విసిరి...సినిమా ఊగుతో, మందగమనతో... రెండు అడుగులు వేసి.. ఆగి...

'ఎక్కడికి. .వచ్చాం?' అన్నది నావైపుతిరి యికంగా. ఆశ్చర్యపడుతూన్న దానిలాగ:

'ఇక్కడికే' అన్నానుకొంటుగా..

'చూశారా .' ఆచూపులో!.. వారు మీరందరూ ఇలా చేస్తారని...నమ్మిరావడం నా బాటు. .కానిండి.. చూద్దాం. నాసంగతి మీరు యదు...క్రోధం మొదలుకొని, కిలికించితంలో భావాలన్నీ ఒక్కమారి, మెరసినవి..

'రా...లోపలికి వెళుదాము'.. చెయి ఆసలాయి తీసుకు వెళ్ళాను...వరాండాలోంచి, హాలులోక మ...'పెట్రొమేక్సు' మూలాన బాగా వెలుతురుగా ఉంది ..కూర్చుని ఉన్న మిత్రులు. .స్వాగితం ఇచ్చారు, లేచి నిలుచుని. ముత్యం...నలువంకలా కలయచూసి . దిగ్భ్రమతో...

'ఇది...ఏఊరు?' అన్నది...నెమ్మదిగా.

'ఏఊరు అయితేనేం...ఇది, టి.బి.కదా .రేపూ. . తెనాలి...'

కారు, పార్కుచేసి డ్రైవరూ, మిగతా ఇద్దరు స్నేహితులూ, సందడిగా మాట్లాడుకుంటూ, మెట్లు ఎక్కి వస్తున్నారు.

'ఆఁ...రాజాబాబు వస్తున్నాడు...' అన్నాడు. . ఒకడు. అందరం గుమ్మం వేపు చూశాం...మిత్రద్వయం, ముందుఅడుగుగా వచ్చి మాతో కలిసి...అప్పటియా కారన నిలిచింది...డ్రైవరు...కూడా వెంటవచ్చి...

—కుర్చీలో కూర్చున్నాడు ... నెవిగా ... తలకు చుట్టిన తువాలు తీసుకుంటూ...అందరం. .మాతో బాటు ఆతడూ...నవ్వుతూన్నాం, కోలాహలంగా. . ముత్యం తప్ప...

...అప్పటికి అర్థమయింది ఆ అమ్మాయికి...బెదరుతూ, ముందుకు వచ్చి...చేతులు జోడించి...

'క్షమించాలి. .మీరు ఎవరో... తెలియక.. '

రాజా, నవ్వుతూనే, ఆమె చెయ్యి ఒడిసిపట్టుకుని, ...

'...రిస్పెంటా వా...డ్రైవరుగా. 'అని అడి... ముఖం తనచేతితో పైకి ఎత్తుతూ... ముత్యం, మరీ సిగ్గుపడ్డది..

'ఎంత ... యినా...ప్రథమంలో అందంగా ... .సిగ్గు...'...సిగ్గుపోవడంచేతనే ... ఉంది..

..., కూర్చున్నాం.. రాజా, కప్పు ..., ఏదో ఆలోచిస్తూ.. ముత్యాన్ని మమ్మల్ని ... చూసి...

'అసలు శాస్త్రప్రకారం...పరమాన్నం ఉండాలి కదూ...' అన్నాడు ..

'ఆలాగైతే. తరువాత...తలుపు దగ్గరపాటలో...' ...డుకున్నాడు...ముత్యం, మరీ కుళికింది.

'...కాస్సేపు అయితే... మేలుకొలుపులే పాడవచ్చును' అన్నాను వాచివంక చూసి...

రాజ, ... అభినయిస్తూ...

'... వచ్చును.. మరి ఏం చెయ్యను భాయీ!...జ్వలతి ప్రదీప ... ' అన్నాడు చిరునవ్వు ...

'... కురుకాంతదర్శ్యం' అని మన ..., బాబు.

'ఉహూఁ ... ... యూ...సిల్లీ.. 'కోరికలు ... ముక్తమనువులుగా... మేము, ... మనుగిరిగి చూడకుండా...వచ్చి...చాలా దూరంగా...విశ్రమించాం.

ఇంతకీ: ఈదేశభాషల ప్రసక్తి రాష్ట్రీయప్రభుత్వాలలో మాత్రమే. కేంద్రప్రభుత్వంలో వుండవలసింది ప్రభుభాషే. అక్కడ యెవరికీ యేమీ ఆక్షేపణ లేదు.

ఇది యిలా వుండగా: ప్రజలకు రాజకీయసిద్ధాంతాలు అనుభవంలోకి రావాలంటే వారికి రాష్ట్రీయప్రభుత్వాలందుబాటులో వుండాలి. రాష్ట్రీయప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులో వుండాలంటే అవి దేశభాషల్లో నిర్వహించబడాలి. రాష్ట్రీయప్రభుత్వాలు దేశభాషల్లో నిర్వహించబడాలంటే, అవి భాషాప్రయుక్తాలుగా వుండితీరాలి.

ఏతావతా: భారతీయులకు ఏకజాతీయతను కోరే ఎర్స్కిన్ ప్రభువుగారు, భాషిక రాష్ట్రాలు కోరే భారతీయులు కూడా ఏకజాతీయతనే కోరుతున్నారనీ, భాషిక రాష్ట్రాలు ఆజాతీయతకు భంగకరాలు కావనీ గమనించకోరుతున్నాము.

కవిగారి షష్ఠిపూర్తి

విశాఖపట్నంలో కవిగారికి (మారేపల్లి రామచంద్రశాస్త్రిగారికి) షష్ఠిపూర్తిమహోత్సవం చాలా వైభవంగా జరిగింది.

రుషులనాటి గురుశిష్యుల సంబంధం యెలా వుండేదో చూడాలంటే కవిగారినీ, విశాఖపట్నం మాండలికులనూ చూడాలి.

విశాఖపట్నం జిల్లాలో కవిగారికంటే గొప్పకవు లున్నారు. గొప్పపండితు లున్నారు. గొప్ప దేశసేవకు లున్నారు. కవిగారి స్థితిని యిట్టి ఘనుల తారతమ్యం నిర్ణయించడానికి వీలులేదు, కాని వారుకూడా యెందరో వున్నారు, కాని అందరూ కవిగారంటే భక్తి చూపిస్తారు. వినయం కనపరుస్తారు. చెయ్యెత్తి మొక్కి ఆజ్ఞలు నిర్వర్తిస్తారు. [అదర్శమూర్తులు.

ఏమంటే? కవిగారి ప్రవర్తన అలాంటిది. జిల్లాకు అంతటికీ వారు

మరే జిల్లాలోనూ, మరెవరికీ యిలాంటి పదవి లేదు. ఇలాంటి కార్యక్షేత్రమున్నూ లేదు.

కవిగారు కృష్ణాజిల్లాలో పుట్టారు. గోదావరిజిల్లాలో కొద్దిరోజులు పెరిగారు; కాని కౌమారం దాటకుండానే వారు విశాఖపట్నం ప్రవేశించారు.

మొత్తంమీద కవిగారి విద్యాపరిశ్రమ విశాఖపట్నంలోనే జరిగింది. వారి భావచక్రం విశాఖపట్నం యిరుసుమీదనే తిరిగింది. వారి కార్యకలాప మంతా విశాఖపట్నంలో మూర్తీభవించింది. ఇలాగ వారి వయస్సు—వారి విజ్ఞానం—వారి ప్రభుమంత్రోత్సాహశక్తులు—అన్నీ విశాఖపట్నంలోనే పరిణతి పొందాయి.

కనకనే విశాఖపట్నం జిల్లావారు కవిగారికి షష్ఠిపూర్తిమహోత్సవం చెయ్యకుండా వుండలేకపోయారు.

వారి భక్తి అంతా ఆమహోత్సవంలో వెల్లివిరిసింది.

విశాఖపట్నం పౌరకాంతలు—దేవతావిగ్రహాలకు మాత్రమే కుంభహారతు లిచ్చే అనూర్యంపశ్యలు మనుష్యులలో వొక్క కవిగారికి మాత్రమే మంగళహారతు లిచ్చారు.

డాబులు మరిగిన యితరజిల్లాల నాయకులు కవిగారి వున్నతి గ్రహించలేరు, కాని విశాఖపట్నంజిల్లాలో ఏవుద్యమం చూసినా దాని వెనక—ఏకార్యశూరుని చూసినా అతని వెనక—కవిగారి తేజస్సు అవలంబంగా వుంటుంది.

మేము నిజం చెబుతున్నాము.

కవిగారికీ, విశాఖపట్నం జిల్లాకీ చక్కగా కళ కలిసింది. కవిగారికీ, విశాఖపట్నం జిల్లాకీ అవినాభావం యేర్పడింది.

కవిగారు మరో జిల్లాలో నిలవలేరు. విశాఖపట్నంజిల్లావారు మరో గురువును భజించలేరు.

ఈ సన్నివేశం చాలా ముచ్చటగా వుంది.

ఏం? కవిగారంటే ఆజిల్లావారి కంతటి భక్తిప్రపత్తు లేమి?

కవిగారికి వైభవం అక్కరలేదు. వారు తమ సన్నిహితులకు వుద్యోగాలు—దేశీయసంస్థల్లో కూడా సంపాదించిపెట్టా లని చూడరు. తమకంటే ఘనులు లేరని వారు గర్వించరు. అంతా తమ మాట వినా లని వారు అందలం యెక్కరు.

వారికి కావలసింది దేశసేవ. ఎవరితో చెప్పనా—ఆజ్ఞాపించినా వారు దేశసేవ చెయ్యాలసిందనే. ఇందులో కూడా విశేషం వుంది. తాము స్వయంగా సేవ చేస్తూనే వారితరులను చెయ్యమంటారు. కూడా రమ్మంటారు.

ఈ యోగ్యత తెనుగు నాయకుల్లో చాలా తక్కువగా వుంది.

కవిగారు త్యాగమూర్తి.

కవిగారు విశుద్ధజీవనులు.

ఎలాంటివారికైనా వారికి నమస్కరించా లని బుద్ధిపుడుతుంది. వారి ఆజ్ఞలో వుండాలని సంకల్పం కలుగుతుంది.

మొన్న వారికి జరిగిన షష్ఠిపూర్తిమహోత్సవం వారి యోగ్యతకు తగినట్టుగానే జరిగింది.

హిందీ మొండ్లుగ్ధుల కొరకు మంచిపాఠం

"మద్రాసు హైస్కూల్లో చదువుచున్న ఉత్తరదేశవిద్యార్థులు తమిళభాష గాని, తెనుగుభాష గాని రెండవభాషగ నేర్చుకొనుట చాల కష్టము గనుక వీరి కొరకు హిందీ రెండవభాషగ స్కూలుఫైనలు "ఏ" గ్రూపులో చేర్చవలసిన"దని విద్యాశాఖమంత్రిగారినీ, డైరక్టరుగారినీ, స్కూలుఫైనలు బోర్డువారినీ కోరుతూ ఎఫ్. చైరాలుగారి అధ్యక్షతకింద, మద్రాసులో, రాయపురంలో వున్న వుత్తరదేశీయులు సభచేసి తీర్మానించారు.

ఈ వుత్తరదేశీయులు జన్మభూమి విడిచి చాలా కష్టపడి యీ దక్షిణదేశానికి వచ్చారు. ఈవిజాతీయజనులమధ్య చాలా కష్టంతో కాపరాలు చేస్తున్నారు. అంతకంటే చాలాచాలా కష్టపడుతూ, వుద్యోగాలూ వర్తకమూ చేస్తూ ఈ దక్షిణదేశీయుల డబ్బు దోచుకుంటున్నారు. ఈ కష్టా లన్నీ వారు కిక్కురు మనకుండా భరిస్తున్నారు; కాని దక్షిణదేశభాషలు నేర్చుకోడం వారికి భరించరాని కష్టంగా వుంది.

తెలుగు నేర్చుకుంటే హిందీముగ్ధుల కింతకంటే కొరడాదెబ్బ యింకేం వుందీ?

దక్షిణదేశీయులు రెండుమూడుమాసాలు ఉత్తరదేశయాత్రలు చేసుకురావాలంటే హిందీ రాకపోతే లాభం లేదంటారు హిందీ ప్రచారకులు. కాని వుత్తరదేశీయులు ఇక్కడ కాపరంవుండి కూడా దక్షిణదేశభాషలు నేర్చుకోడానికి కష్టపడడం లేదు.

ధర్మంగానే వుంది. వారు మనతో కూడా తమభాషలోనే మాట్లాడతారు. మనం మనలో మనం కూడా వారి భాషతోనే మాట్లాడుకుంటాము.

మనమధ్య కాపరాలు చేస్తూవున్న వుత్తరదేశీయులకు మనవారి యీ భావదాస్యం గుర్తించడానికెంతో కాలం అక్కరలేదు.

వారెక్కడ కష్టపడిపోతారో అని వారికి సకలసౌకర్యాలూ కలిగించడానికి మనమే వారి భాష నేర్చుకుంటూ వుంటే వారికి మన భాష లెందుకు నేర్చుకోవాలీ?

దక్షిణహిందీప్రచారసభ, మనవారికి, ఈ భావదాస్యం యింకా యెక్కువ చెయ్యడానికి పుట్టింది. కొద్దిరోజుల్లో మనభాషలు మనకే బరువని బోధించడానికి పనిచేస్తోంది. అచిరకాలంలోనే మనమాతృభాషలకు వురిశిక్ష విధించడానికి యెత్తులు వేస్తోంది.

మనవారు "మా మంచిపని చేస్తున్నా"రని వారిని ప్రోత్సహిస్తున్నారు.

స్వరాజ్యం సంపాదించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు వచ్చి యీ మధ్య మనకి మంచి యోగ్యతనే వుపదేశించి వెళ్ళాడు.

అనవసరమూ అనుచితమూ కూడానూ

"భారతభాగ్యశ్రేయోభివృద్ధికి హిందూమహమ్మదీయ మైత్రి ముఖ్యావసరము గాన, స్త్రీలు సంపూర్ణసహాయసానుభూతితో కృషి చేయవలెనని యీసభవారు కోరుచున్నారు"

గుంటూరిలో సమావేశమైన తొమ్మిదో ఆంధ్రరాష్ట్రమహిళామహాసభవారి తీర్మానమిది.

ఇవాళ, హిందూదేశానికి స్వాతంత్ర్యం సంపాదించవలసిన బాధ్యతలో మహమ్మదీయులకు కూడా కొంత భాగం వుంది. హిందువులూ, మహమ్మదీయులూ ఐకమత్యంగా వుంటే గాని స్వాతంత్ర్యం సాధ్యం కాదు.

ఈ ఐకమత్యాన్ని సాధించవలసిన బాధ్యత హిందువులకూ మహమ్మదీయులకూ సమానంగానే వుంది, కాని మనవాళ్లు "మీ స్నేహం మాకు కావా"లంటూ మహమ్మదీయులను బతిమాలుతున్నారు. "మీతో స్నేహంగా వుంటే మాకేం హెచ్చుసౌకర్యాలిస్తారూ?" అంటూ మహమ్మదీయులు బేరమాడుతున్నారు.

ఇంతమాత్రమేనా?

తాము కోరినవన్నీ మనవాళ్లు వొప్పుకుంటూవున్నకొద్దీ మహమ్మదీయులు కొమ్మెక్కుతున్నారు.

ఇలాగ, గాంధిగారి సాచివ్యం వచ్చాక, ఈ మైత్రి విషయంలో మనవాళ్లు పూర్తిగా తప్పుదారి తొక్కడంవల్ల మనలో పురుషులే సంపూర్ణసహాయసానుభూతితో కృషి చెయ్యలేకుండా వున్నారు. ఈ స్థితిలో సంపూర్ణసహాయసానుభూతులు చూపుతూ మన స్త్రీలేవిధంగా కృషిచెయ్యగలరూ?

మన స్త్రీలు కూడా సాయపడితే గాని సాధ్యం కాకపోవడానికిది మన సంఘంలో ప్రవేశపెట్టవలసిన సంస్కరణమా?

ఉత్తరదేశంలో, నేటికి కూడా రోజూరోజూ హిందూ స్త్రీలను చెరపడుతూనే వున్నవారి మైత్రి సంపాదించడానికి ఆంధ్రస్త్రీలు సంపూర్ణసహాయసానుభూతులతో కృషిచెయ్యాలనడంలో ఔచిత్యం యేమేనా వుందా?

ఈసభవారు స్త్రీల పారసత్వం మాట మరిచిపోయారు. తాము శ్రద్ధచేస్తే నిమిషాలలో తొలగిపోయే అస్పృశ్యత సంగతి స్మరించనే లేదు. ప్రజాహితజీవితంలో బాహాటంగా ప్రవేశించడానికి తమకు వీలులేకపోవడం కూడా వీరు మరిచిపోయారు. ఈ యిరవయ్యో శతాబ్దిలో కూడా మన తోటి స్త్రీలకు కొందరికి గల గోషానిర్బంధం వీరికి తోచనే లేదు. పురుషులకుకంటే హెచ్చుగా తమ కవసరమైన శరీరవ్యాయామం మాట వీరు గమనించనే లేదు. స్త్రీ తన వ్యక్తిత్వాన్ని సొంతంగా నిలుపుకోడానికి తగిన విద్యాశిక్షణాలు ఏర్పాటుచెయ్యకపోవడమే కాకుండా, పురుషులలోనే నిరుద్యోగిసంఖ్యను పెంచుతూ వున్న ఉభయభాషాప్రవీణేత్యాది పరీక్షలకే స్త్రీలను తయారుచేస్తూవున్న శారదానికేతనం వంటి సంస్థల కార్యక్రమంలో మార్పులు సూచించాలనే విషయంకూడా వీరు మరిచిపోయారు.


కొత్త హిందూజాతిని తయారుచెయ్యడానికి తగిన యోగ్యత తమకు కలిగించగల యింకా అనేకసంస్కరణాలను కూడా మరిచిపోయిన యీ ఆంధ్రరాష్ట్రమహిళామహాసభవారు, హిందూ స్త్రీలవల్ల ఎంతమాత్రమూ సాధ్యం కాని హిందూమహమ్మదీయ మైత్రి సాధించడానికి సంపూర్ణసహాయసానుభూతితో కృషిచెయ్యాలన్న తీర్మానంవిషయంలో మాత్రం చాలా శ్రద్ధ చూపించారు.

మన స్త్రీల కృత్యావివేకం యిలా వుంది.

మనలో స్త్రీలే కాదు. పురుషులు కూడా యిలాగే అప్రస్తుత ప్రశంసలతో కాలహరణం చేస్తూ వుండడంవల్ల మనకు సభల ప్రయోజనాలేమీ సిద్ధించడం లేదు.

చిన్నతనంలో మొగపిల్లలూ ఆడపిల్లలూ కలిసి చదువుకోవడం మంచిదనే తీర్మానంమీద యెంతో చర్చ సాగించిన ఆంధ్రమహిళలు ఈ ప్రస్తావాన్ని యెలా ప్రవేశపెట్టారో, యెందుకు తీర్మానించారో బోధపడ్డం లేదు.

ఇది యేమీ బాగా లేదు. తొమ్మిదో ఆంధ్రమహిళామహాసభకు ఈ తీర్మానం కేవలమూ అనవసరం. అనుచితం కూడానూ.



హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం

గత డిసెంబరు ...గో తేదీని ఆంధ్రపత్రికలో వొక లేఖ ప్రకటిస్తూ ... లక్ష్మీనారాయణపంతులుగారు తెలుగు భాష వాఙ్మయం ... దనీ, తెనుగులో మనం పుస్తకాలు రాయడం నిరర్థకమనీ, హిందీలోనే మనకి వాఙ్మయం కావాలనీ, హిందీ ... వ్యవలసిన భాగం వొక్క హిందుస్తానీల ... దనీ చాలా దృఢంగా రాశారు. మొన్న మొన్న విశాఖపట్నంలో జరిగిన గ్రంథాలయసేవకుల సభలో, గ్రంథాలయాలవారు హిందీని బహిష్కరించాలంటూ ... తీర్మానాన్ని బలపరుస్తూ యితరకారణాలతో బాటు ఈ కారణాన్ని కూడా మేము చూపించగా లక్ష్మీనారాయణపంతులుగారు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ ఏమిటేమిటో చెప్పారు. కాని దీనికి సమాధానం చెప్పలేదు.

ఇంకెందరో లేరు. మరొకప్పుడేనా వారు సావధానంగా చెబుతారని యెదురుచూస్తున్నాము.

ఆసందర్భంలోనే తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రిగారు మాట్లాడుతూ—అంటే తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ "గాంధిగారంటేనూ, కాంగ్రెస్సంటేనూ, కద్దరంటేనూ యిష్టం లేనివాళ్లు మాత్రమే హిందీ అంటే కష్టపడ్డా"రని చెప్పారు. శాస్త్రిగారు గాంధిగారిమీదా, కాంగ్రెస్సుమీదా, కద్దరుమీదా తమకి ప్రీతి వుండడం వల్లనే హిందీని ప్రేమిస్తున్నారు. మనవారింతా హిందీ నేర్చుకోవాలంటున్నారు.

చాలా బాగుంది.

*   *   *   *   *

నాళ్ళ లక్ష్మీనారాయణగారుకూడా తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, "...స్తీమీద సవాల్" అని (తమకు లేనేలేని) మీసాలు దువ్వి, యెగురుతూ ... తోడా దరిచారు.

హిందీవ్యామోహం మనవారిలో మంచిఫలితాలే కలిగిస్తోంది.

సంపాదకుడు

*   *   *   *   *

మాధ్వశ్రీ

కాశీ కృష్ణాచార్యులవారి సన్నిధికి—

అవధాని శిరోమణీ! అనేక నమస్కారములు

౭. "గ్రామ్యవాదులు ప్రభుసాహాయ్యము నార్జించుకొని కొలంది కాలము తమ వాదమునకెక్కువ బలము నార్జించుకొని యంతవఱకు దృష్టి నొందక గ్రాంథిక భాష నుపయోగింపరాదనియు, విద్యార్థులు తమ పరీక్షాసమయములం ప్రశ్నపత్రములకు సమాధానపత్రములను వ్రాయునపుడు గ్రాంథికభాషలో వ్రాసిన యెడల నట్టి విద్యార్థులకు క్షయచిహ్నములను (మార్కుల) నీయరాదనియుం గూడ నొక రాజాజ్ఞను సంపాదించిరి"— ఇయ్యవసరంబునం దిట్టిదుడుకుల ప్రసంగ మేమిటికి? తమ యీ వసరవనంబునకు నేప్రదేశంబున నేని, నెప్పుడైనను నేని, నేరేని నొక్క-రుండు క్షయచిహ్నం బేనిం బ్రసాదింపనోపుదురా?

౮. "మన యదృష్టవిశేషముచే మనకు స్వాతంత్ర్యమయిన యాంధ్రవిశ్వవిద్యాలయము ప్రభుత్వము వారిచే గటాక్షింపబడిన దని చెప్పుకొనుటయే గాని దానివలన మన యాంధ్రభాష కట్టి యభివృద్ధియు జరుగుటలేదు"—ఆంధ్రభాష కెట్టి యభివృద్ధియు సమకూర్చజాలని విశ్వవిద్యాలయంబు గటాక్షింపబడుట యన నేమి? అట్టి విశ్వవిద్యాలయంబు నిర్మింపబడుట యదృష్టవిశేషం బగు నెట్లగు? "కటాక్షింపబడిన దని చెప్పుకొనుటయే కాని" ఇప్పట్టునం "జెప్పుకొనుటయే యేమయిన నడకనదియా? కటాక్షింపంబడుటయే కాని" అని కాదా లిఖియింపవలయు? మఱియు మన యాంధ్రభాష కెట్టి యభివృద్ధియు జరుగుట లేదా, కలుగుట లేదా?

౯. "ఆక్సుఫర్డు యూనివర్సిటీ" వలన మన యాంధ్రభాష కెంత లాభమో మన యాంధ్రవిశ్వవిద్యాలయమువలనను నట్టి లాభమే కాన్పించుచున్నది"—ఒకయెడ "నెంత" యని మఱియొకచో "నట్టి" యనం జెల్లెడినా! "ఎంత" "అంత" "ఎట్టి" "అట్టి" ఇట్టులం గాదా క్రమంబు?

౧౦. నైజాము రాజ్యములోని ఉస్మానియా కాలేజిలోని విద్యాభ్యాసపద్ధతి నించుక గమనింపుడు. అచటం బఠనీయగ్రంథములు చాలవఱకు నుర్దూభాషలోనికి భాషాంతరీకరింపంబడియే విద్యార్థులకు గఱుపంబడుచున్నవి. అటుల భాషాంతరీకరింపబడని గ్రంథములుపాధ్యాయులచే నుర్దూభాషలోనే విద్యార్థులకు బోధింపంబడుచున్నవి. అందువలన నైజాము రాష్ట్రపు దేశభాష చక్కని పెంపు నొందుచున్నది"— ఇటంగ మనింపం దగినయది విద్యాభ్యాసపద్ధతియా, విద్యాబోధనపద్ధతియా? పఠనీయగ్రంథంబులు ఉర్దూభాషలోనికి భాషాంతరీకరింపంబడుచున్నవియా, లేక భాషాంతరీకరింపంబడినయవియే పఠనీయంబులుగ నిర్ణయింపబడుచున్నయవియా? ఉర్దూభాషలోనికి భాషాంతరీకరింపంబడుచున్నవియా, అనువదింపంబడుచున్నవియా? అటుల భాషాంతరీకరింపంబడని గ్రంథములుపాధ్యాయులచే నుర్దూభాషలోనే విద్యార్థులకు బోధింపంబడుచున్నవి" అనిన భాషాంతరీకరింపంబడియే బోధింపంబడుచున్న వన్న మాటయే కాదే! మఱియు నైజామురాష్ట్రపు దేశభాష ఉర్దూభాషయా?

౧౧. "అటులనే మన యాంధ్రభాషవిషయమయి యాంధ్రవిశ్వవిద్యాలయాధికారులు, కళాశాలలలోని పఠనీయగ్రంథములను, ఆంధ్రభాషలోనికిం బరివర్తించియే బాలురకుం గఱుపవలయును"— ఈవాక్యంబు సమన్వయించి బోధింపగోరెద మహానుభావా!

గర్తపుత్తనంబు
నేగండపుంబేట

ఇటుల నొక్కరుండు.
జిజ్ఞాసువు

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి *** రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగా [illegible] —రెండుమాసముల కొక్క చక్కని నవల నడుమ నడుమ చిన్నచిన్న అను[illegible] వెలువడుచుండును చందాదారులకు [illegible] 0—4—0 చందాదారులు ఒకసారి రు 7 [illegible] 0 ముందుగా [illegible] అనుభవ[illegible] గ్రంథములు పంపుదుము

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11 ప్రేమసుందరి	1 8 0	25 కుంకుమభరణి	1 8 0	39 అగ్రహారము	1 8 0
12 చోరశిఖామణి	1 8 0	26 జాగిలము	1 8 0	40 ఛిన్నమస్తము (1వ భాగము)	1 8 0
13 లక్ష్మీప్రసాదము	1 8 0	27 మొగలాయీదర్బారు 2 భా॥	1 8 0	41 ఛిన్నమస్తము (2వ భాగము)	1 8 0
14 హాత్యారహస్యము	1 8 0	28 [illegible]	1 5 0	42 [illegible]రహస్యము	1 8 0
15 ఫాస్టు (1వ భాగము)	1 8 0	29 [illegible]	1 6 0	43 [illegible] (1వ భాగము)	1 8 0
16 ఫాస్టు (2వ భాగము)	1 8 0	30 [illegible]	1 8 0	44 [illegible] (2వ భాగము)	1 8 0
17 కుముద్వతి	1 8 0	31 మొగలాయీదర్బారు 3 భా॥	1 8 0	45 [illegible]	1 8 0
18 చిన్నకోడలు	1 8 0	32 [illegible]	1 8 0	46 [illegible]	1 8 0
19 రహస్యభేదనము	1 8 0	33 మొగలాయీదర్బారు 4 భా॥	1 [illegible] 0	47 [illegible]	1 8 0
20 సింహగడము	1 8 0	34 కోహినూరు	1 8 0	48 సేవాశ్రమము (1వ భాగము)	1 8 0
21 మణిహారము	1 8 0	35 [illegible]	1 8 0	49 సేవాశ్రమము (2వ భాగము)	1 8 0
22 మొగలాయీదర్బారు 1 భా॥	1 8 0	36 అపరిచిత	1 8 0	50 దాసీకన్య	1 8 0
23 [illegible]	1 8 0	37 అంతఃపురము (1వ భాగము)	1 8 0		
24 రాజసుందరి	1 8 0	38 అంతఃపురము (2వ భాగము)	1 8 [illegible]		

అనుబంధములు

1 మృత్యు[illegible]	0 12 0	9 యమునాబాయి	1 0 0	17 [illegible]	1 0 0
2 అభాగిని	0 12 0	10 [illegible]	1 0 0	18 [illegible]	1 0 0
3 ఛద్మవేషి	0 12 0	11 [illegible] (చిన్నకథలు)	1 0 0	19 [illegible]	1 0 0
4 [illegible]	1 0 0	12 [illegible]	1 0 0	20 [illegible]	1 0 0
5 కాంచనమాల	1 0 0	13 [illegible]	1 0 0	21 [illegible]	1 0 0
6 సీమంతిని	1 0 0	14 [illegible]కల్పవల్లి (చిన్నకథలు)	1 0 0	22 [illegible] (1వ భాగము)	0 12 0
7 సుశీల	1 0 0	15 [illegible]	1 0 0	23 [illegible]	0 12 0
8 శశిరేఖ	1 0 0	16 [illegible]	1 0 0	24 [illegible]	0 12 0

నాటకములు

1 మార్కండేయ	0 12 0	5 షాజహాను	1 0 0	9 దంపతులు	1 0 0
2 అహల్యాశాపవిమోచనము	0 12 0	6 నూర్జహాను	1 0 0	10 విజయవిజయం	1 0 0
3 [illegible]	1 0 0	7 దుర్గాదాసు	1 0 0	11 [illegible]	1 0 0
4 వరమాల	1 0 0	8 చంద్రగుప్త	1 0 0		

 ఈ గ్రంథములు రాజమండ్రీలో [illegible]కళాభివర్ధనీ పరిషత్తులలోను దొరకును.

సరస్వతీ పాకెట్ డిక్షనరీ యొక్క ఒక నమూనా పుట :—

Lioness—*n.* ఆడుసింహము

Lip—*n.* పెదవి

Liquifiable—*adj.* కరగునట్టి ద్రవరూపము చెందెడు

Liquify—*v. t. & v. i.* కరగించు లేక ద్రవమగు

Liquid—*n.* ద్రవపదార్థము ; *adj.* ద్రవరూపమైన, ప్రవహించునట్టి

Liquidate—*v t.* (ఋణము లు) తీర్మానముచేయు, పరిష్కరించు ; ఆస్తి అప్పులను తేల్చుకొని పరిష్కరించు; *n.* **Liquidator**

Liquidation—*n.* ఋణముల పరిష్కారము

Liquor—*n.* ద్రవము ; కల్లు లేక సారాయి

Lisp—*v. i.* నచ్చియురాని మాటలాడు ; *n.* అవ్యక్తపు మాటలు

List—*n.* జాబితా, బట్టయొక్క అంచు ; *pl.* యుద్ధ ప్రదర్శనము జరుగు ఆవరణము; *v.t. & v. i.* ఒక మనుష్యు పనిలో చేర్చుకొను, కాంక్షించు, విను

Listen—*v. i. & v. t.* విను, ఆలకించు, శ్రద్ధాళువగు, లక్ష్యపెట్టు

Listless—*adj.* జాగ్రత్తలేని, ఉపేక్షించెడు

Literal—*adj.* ప్రతిపదమునకు సరిగానున్న, అలంకారయుతముగకాని ; *adv.* **Literally** [సం. మైన

Literary—*adj.* సారస్వత

Literate—*n.* సారస్వత విజ్ఞానము కలవాడు, పండితుడు ; *adj.* పాండిత్యముగల

Literature—*n.* సారస్వతము, సాహిత్యము

Lithe / **Lithesome** } *adj.* మెత్తని, వంగెడు

Lithography—*n.* రాతిపైనున్న వ్రాతల అచ్చుతీసెడు విధము , *adj.* **Lithographic-cal**

Litigant—*n.* దావాలోని కక్షిదారుడు ; *adj.* వివాదపడెడు

Litigate—*v. t. & v .i.* వ్యాజ్యమాడు, వివాదపడు

Litigation—*n.* న్యాయస్థానముగా జరుగు వివాదము

Litter—*n.* డోలి, మోసికొని పోవు పడక . పందియొక్క ఒక యీత పిల్లలు, కల్మషము, చెత్త ; *v. t.* (పంది) ఈను చెత్తతో నింపు

సరస్వతి ఇంగ్లీషు-తెలుగు పాకెట్టు డిక్షనరి

Saraswathi English-Telugu

POCKET DICTIONARY.

సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి.

క్రౌను 16 పేజీ సైజు 665 పేజీలు

సుమారు 17000

ఇంగ్లీషు పదములకు సులభముగ

తెలుగు అర్థములు—వాడుక

లోని ముఖ్యయుపయోగకరము.

పాకెట్టు సాఫ్టుబైండు.

వెల ప్రతి 1 కి రు **1-8-0**



అచ్చులో నున్నది !

సరస్వతీ పవర్ ప్రెస్‌వారి ప్రచురణము, రాజమండ్రి.

మంచి గ్లేజుకాగితము ! నాగిస్టైన క్యాలికో బైండు !! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి **5-0-0**

ఇది సమస్త ద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వ గ్రంథరాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్యేతరులకును మిక్కిలి యుపయోగకరమగునట్లు బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత పీటూరి వాసుదేవ శాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది. ఇందు సందిగ్ధద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. నూతనపరిశోధితద్రవ్యములు చేర్చబడినవి. వస్తువునందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తు ప్రాధాన్యము నిరూపింపబడినది.

కుంకుమపూవు :— కాశ్మీరజ - కుంకుమ — Corcus–Salivus. Eng. Saffron.

స్వరూపము — ఇది కాశ్మీర దేశమునందును, హీరాదేశమునందును పుట్టు సుగంధద్రవ్యము. దీని కేసరము ఎఱ్ఱగను, కొంచెము తెల్లగను యుండును. రంగు వేయబడిన కుత్రిమ కుంకుమపువ్వు బజారులో గలదు. కుంకుమపువ్వు చేతిలో నలిపిన రంగంటుకొనక యుండినచో నది, అసలైనదని తెలియవలెను. నీటిలో వేసిన నీరు యెఱ్ఱబడక యుండిన నది శ్రేష్ఠమైనది. అసలైన కుంకుమపూవు కొంచెము చమురుగలిగి యుండును.

గుణములు — ఇది కారము, చేదు, రుచులు గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమున కారపు రుచిగ మారును. లఘుగుణము. వాతకఫములు హరించును. దగ్గులు కట్టును. విషదోషములు శమించును. కంఠరోగములు, తలనొప్పులు పోవును. వీర్యవృద్ధియు ధాతుపుష్టియును గలిగించును. ముక్కు, చెవి, కన్ను, నోరు, శిరస్సు మొదలగు నూర్ధ్వజత్రుగత రోగములను శమింప జేయును.

ప్రయోగము — అశ్మరీ-కృఛ్రములకు :— కుంకుమపూవు ద్రాక్ష రసముతో కలిపి త్రాగిన సర్వకృఛ్రములు, అశ్మరులు శమించును. (చి. 26 అ. చరకము.)

మూత్రరోధజ-ఉదావర్తమునకు:—కుంకుమపూవు కషాయమును లోనికి త్రాగిన ఉదావర్తము తగ్గును.

మూత్రాఘాతమునకు :—కుంకుమపూవు మెత్తగా నూరి నీటిలో కలిపి దానిలో తేనెవేసి రాత్రి నిలవయుంచి ప్రాతఃకాలమున త్రాగిన మూత్రకృఛ్రములు తప్పక శమించును. (59 అ. సుశ్రుతము)


శిరోరోగములకు :—కుంకుమపూవును పంచదారయును గలిపి ఆవునేతితో వేచి నస్యము చేయించి యుపయోగించిన కనుబొమలమధ్యను, కణతలయందును, నేత్రములయందును, చెవులయందును, సూర్యావర్తకమను శూలయు నశించును. (చక్రదత్త)

బొల్లికి :—రేలవేరు నీటిలో నఱగదీసి ఆగంధములో కుంకుమపూవు కలిపి బొల్లికి రాసిన బొల్లులు తగ్గును. ముఖముపై మొటిమలుకూడ తగ్గును.

ప్రసవస్త్రీ మైలరక్తశోధనకు :—రెండు చిన్నముల కుంకుమపూవును 6 మిరియములును కలిపి నీళ్ళతో నూరి ప్రసవస్త్రీ కిచ్చిన గర్భశోధన మొనరించి మైలరక్తమును వెడలించును. జ్వరమును కూడ రాకుండ కాపాడును.

నేత్రరోగములకు :— ఇంగుబగింజ గంధములో కుంకుమపూవు కలిపి కంటిచుట్టును పట్టువేసిన కంటివ్యాధులూ తగ్గును. మరియు నిమ్మపండ్ల రసములో కరక్కాయ అరగదీసి దానిలో కుంకుమపూవు కలిపి కంటిచుట్టు పట్టువేసిన నేత్రరోగములు తగ్గును.

అమృతాంజనము



అన్ని నొప్పులను

బాధలను కుదుర్చునని

తమకు తెలియును

అయిన తెలియవలసిన దేది!



నేడు దేశమంతటను కుక్కగొడుగుల వలె తలలెత్తిన నకలు మందుల చూచి మోసపోకుండుటయే!

బజారులలో కొనుటకు పూర్వము మా ట్రేడు మార్కు గుర్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించుడు.

గంధర్వకల్ప

రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకు బిగి కలిగించు తియ్యని లేహ్యము

అనేకులకు మరల మగతనము కలిగించిన [illegible]

గంధర్వకల్ప—[illegible] [illegible]చును. [illegible] [illegible] సంభోగశక్తి హెచ్చుచేయును. మనోల్లాసము కల్గును. ఆనందము కలిగించును. [illegible]ములను [illegible]యించును.

కీళ్ళనొప్పులు, [illegible], [illegible], [illegible] [illegible]. [illegible] అసాధారణమైన [illegible] ఎప్పుడును సేవించుచుండిన [illegible]. [illegible] బాలెంతరాండ్రకును చాల మేలుచేయును. వారి శరీరములకు పూర్వస్థితి కలిగించును. పౌను రు ౩—

మలయచందనము

సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

[illegible] సర్టిఫికెట్లను చూచి మోసపోవద్దు

ఈ క్రూరవ్యాధినుండి [illegible] మా మలయచందనము నాలుగుసంవత్సరముల నుండి గురుతుగా వాడబడుచున్నది. [illegible] సంస్థానములయందును [illegible] కనిపెట్టబడినది. [illegible] పథ్యము లేదు. [illegible]. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యెవరికీ [illegible] మా మలయచందనము యొక్క [illegible]. సర్టిఫికెట్లు బయలుదేరుచున్నవి. పరిశీలించి ఏ ఔషధమును పుచ్చుకోవద్దు. గంధర్వఫార్మసీవారి మలయచందనమే కావలెనని కోరుడు. అనేక వైద్యులు [illegible] విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. [illegible], తెలుపు, పచ్చసెగలకు ఇది రామబాణము. [illegible] గంధకములు చేరని మూలికాయోగము. [illegible] నేడే మాకు వ్రాయుడు.

డబ్బీ ౧—౮—౦ దీని అనుపానము చందనతైలము ఔన్సు ౧—౦—౦ రెండును ఖర్చులతో ౬—౦—౦

నాగరఖండము

అజీర్ణములకు శూలలకు, పరిణామశూలలకు చాల మంచిది. ఆకలిలేకపోవుట, కడుపుఉబ్బరము, నొప్పి, [illegible] కడుపులో మంట, [illegible], కండ్లమంట, [illegible], వాంతులు, పులితేన్పులు, అరుచి—వీనిని త్వరగా తగ్గించును. [illegible] ఒక్కపౌను సేవించినచో ఎట్టి గురుపదార్థమైనను సులభముగా జీర్ణమై, మరల ఆకలి కరకరలాడును. రక్తపుష్టి కలిగించును.

పౌను రు ౩—౦—

గంధర్వఫార్మసీ—ఇన్నిస్‌పేట, రాజమండ్రి

రాజమహేంద్రవరము: శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్‌నందు ముద్రితము. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. ౯—౫—౧౯౩౫